జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 162 | హైదరాబాద్, మార్చి 31 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు:
6300015804, 8886911944

## రియల్ హాట్ స్పాట్ గా భాగ్యనగరం




హైద్రాబాద్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:రియల్ ఎస్టేట్ రంగానికి హైదరాబాద్ హాట్ స్పాట్‌గా మారిందనే అధ్యయనాలు నిజమవుతున్నాయి. జీహెచ్ఎంసీ ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటి భవన నిర్మాణ అనుమతుల జారీ. వర్తమాన సంవత్సరంకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్న దాని కంటే ఎక్కువగానే ఆదాయం సమకూరింది. గత సంవత్సరం జీహెచ్ఎంసీ కేవలం 8600 భవన నిర్మాణ అనుమతులను ఇచ్చి రూ. 535 కోట్లను సంపాదించుకుంది. ఈసారి వర్తమాన ఆర్థిక సంవత్సరం ఇంకా ముగియకముందే దాదాపు 15వేల భవన నిర్మాణ అనుమతులను జారీ చేసి, వాటి ద్వారా రూ.590 కోట్ల మేరకు ఆదాయం వచ్చిందని, ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా ఈ ఆదాయం రూ. 758 కోట్లకు చేరే అవకాశముంది. ఇప్పటికే వచ్చిన ఆదాయం గాక, జారీ చేసిన అనుమతల ప్రకారం మరో రూ.166 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన 2014–15లో, ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయం వంటి కారణాలతో దేశంలోని ఇతర మహానగరాల్లో రియల్ ఎస్టేట్ కుదేలైనా హైదరాబాద్ నగరానికి దేశ విదేశీ కంపెనీల నుంచి బహుళజాతి కంపెనీలు నిర్మాణాల కోసం వచ్చాయి. తుపాన్, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు రాకుండా హైదరాబాద్ సేఫ్ ప్లేస్‌గా జాతీయ, అంతర్జా తీయ సంస్థలు గుర్తించటంతో ఆ సంస్థలకు చెందిన డేటా బేస్, ఆస్తులు, మ్యాన్‌పవర్ సురక్షితంగా ఉంటుందన్న

(మిగతా 2లో..)

## ఇక కొలువుల జాతర..!



హైదరాబాద్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. భారీ సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధమవుతోంది. పలు ప్రభుత్వ శాఖల్లో ఏకంగా 55వేలకు పైగా కొలువులు భర్తీ చేయనున్నారు. ఖాళీల లెక్క తేలడంతో ప్రభుత్వం నియామకాల ప్రక్రియను చేపట్టనుంది. ఉద్యోగాల భర్తీకి సీఎం కేసీఆర్ ముహూర్తం ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. నాగార్జునసాగర్ ఉప ఎన్నిక ముగిసిన తర్వాత ఏప్రిల్ మూడోవారంలో మొదటి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. అన్ని శాఖల నుంచి తెప్పించిన ఖాళీల జాబితాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ సీఎం కేసీఆర్‌కు సమర్పించారు. మొత్తం ఖాళీలు 55 వేల కంటే ఎక్కువే ఉన్నట్లు సమాచారం.గతంలో 50 వేలుగా అంచనా వేయగా, తాజాగా పదోన్నతుల అనంతరం మరో 5వేల పోస్టులు తేలాయి. ఉపాధ్యాయ పదోన్నతులు చేపడితే ఖాళీలు మరో 5వేలకు పైగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు వచ్చిన లెక్కల మేరకు పోలీసుశాఖలో అత్యధికంగా, ఆ తర్వాత విద్య, వైద్యఆరోగ్య శాఖల్లో అధిక పోస్టులున్నాయి. రెవెన్యూ, పురపాలక, వ్యవసాయ, నీటిపారుదల శాఖల్లోనూ గణనీయంగానే లెక్క తేలాయి.ఉద్యోగ నియామకాలపై సీఎం కేసీఆర్ ఒకటి, రెండు రోజుల్లో సమావేశం నిర్వహించనున్నారు. ఖాళీలు, భర్తీ ప్రక్రియ, నియామక సంస్థల ఎంపిక వంటి అంశాలపై విధాన నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగ నియామకాలపై మంత్రిమండలి ఆమోదం పొంది, ఆయా శాఖలను సన్నద్ధం చేయాల్సి ఉంది.

(మిగతా 2లో..)



## జానారెడ్డి తిరస్కరించబడ్డారు: జగదీష్‌రెడ్డి

నల్లగొండ,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: మంచి మెజార్టీతో నాగార్జున సాగర్‌లో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నిడమనూరులో మంత్రి జగదీష్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటో.. 70 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసునని చెప్పారు. తెలంగాణ వచ్చాక ఆకలి చావులపై విజయం సాధించామన్నారు. 2018లోనే జానారెడ్డి ప్రజలచేత తిరస్కరించ బడ్డారని తెలిపారు. సీఎం కేసీఆర్ మాకు శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారన్నారు.చెప్పడానికి ఏమీ లేక జానారెడ్డి ఓటమిని అంగీకరించి ప్రచారానికి పోవద్దని చెబుతున్నారని జగదీష్‌రెడ్డి అన్నారు.

## సాగర్‌లో మేమే గెలుస్తాం:ఎర్రబెల్లి



హైదరాబాద్,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: నాగార్జునసాగర్ ఉపఎన్నికలో వంద శాతం తామే గెలుస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ చతికిల పడిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీపై నమ్మకం లేదు కాబట్టే టీఆర్ఎస్ గెలుస్తుందన్నారు. సాగర్‌లో ప్రధానంగా టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందన్నారు. అలాగే వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీనే విజయం సాధిస్తుందన్నారు. బీజేపీ గ్రాఫ్ రాష్ట్రంలో రోజురోజుకు పడిపోతుందన్నారు. బీజేపీ లీడర్లు టీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని ఎర్రబెల్లి అన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఆదిలాబాద్,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: పాడి పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని, సర్కారు చేయూతను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలో రూ.5.6 కోట్లతో ఆధునీకరించిన విజయ పాలశీతలీకరణ కేంద్రం, పాల ఉత్పత్తుల కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో విజయ డెయిరీ బలోపేతమైందన్నారు. డెయిరీ అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా అనేక పథకాలను అమలు చేసి రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. టీఎస్‌డీడీసీఎఫ్ చైర్మన్‌గా లోక భూమా రెడ్డి ఈ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో నిబద్ధతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

(మిగతా 2లో..)

## ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు ఉత్తర్వులు జారీ




హైదరాబాద్,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగుల 61 ఏళ్ల వయోపరిమితి చట్టం పెంపుపై గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 ఏళ్లకు పెంచుతూ తీసుకువచ్చిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఇటీవలే ఆమోదం తెలిపింది. పరిపాలనలో అనుభవం గడించిన ఉద్యోగుల సేవలను వినియోగించుకునేందుకుగాను వారి పదవీ విరమణ వయస్సును 61కి పెంచుతూ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ నిర్ణయంతో 36 వేల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. ఈ మధ్య కాలంలో ఉత్తమ వైద్య విధానాల అందుబాటు, మంచి పౌష్టికాహారం తీసుకోవడంతో జీవన ఆయు ప్రమాణం పెరిగిందని.. ఉద్యోగుల వయస్సు పెరిగే కొద్ది వారి అనుభవం పెరుగుతుందని, ఆ అనుభవాన్ని ప్రభుత్వం మరింత వినియోగించుకునేలా వారి పదవీ విరమణ వయస్సు పెంచుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

## కోవిడ్-19 వ్యాప్తిపై సీఎస్ఐఆర్ పదర్శన తిలకించిన ఉపరాష్ట్రపతి



హైదరాబాద్,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్–19 వ్యాప్తిని తెలుసుకునేందుకు భారత పార్లమెంట్‌లో సీఎస్ఐఆర్ ఏర్పాటు చేయాలనుకుంటున్న మురుగునీటి, వాయు నిఘా వ్యవస్థకు సంబంధించిన ప్రదర్శనను భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఈ రోజు హైదరాబాద్‌లో తిలకించారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సీఎస్ఐఆర్) డైరక్టర్ జనరల్ డాక్టర్ శేఖర్ సి.మాండే ఈ అంశాలను వివరించారు. ఇందులో భాగంగా సీఎస్ఐఆర్ ప్రయోగశాలలు చేపట్టిన వివిధ కార్యకలాపాల గురించి ఉపరాష్ట్రపతికి డాక్టర్ మాండే వివరించారు.మురుగు నీటి నిఘా.. కోవిడ్ సోకిన వారి సంఖ్య యొక్క గుణాత్మక, పరిమాణాత్మక అంచనాను అందిస్తుందని, అలాగే వ్యక్తుల భారీ స్థాయిలో పరీక్షలు సాధ్యం కానప్పటికీ, కోవిడ్ వ్యాప్తిని అర్థం చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని ఉపరాష్ట్రపతికి సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ వివరించారు. సమాజంలో వివిధ ప్రదేశాల్లో వ్యాధి యొక్క ప్రాబల్యాన్ని సరైన సమయంలో సమగ్రంగా పర్యవేక్షించేందుకు ఇది ఓ కొలమానంగా ఉపయోగపడుతుందని అన్నారు. అదే విధంగా రోగ లక్షణాలు ఉన్న వ్యక్తులతో పాటు, రోగ లక్షణాలు లేని వ్యక్తుల విసర్జితాల్లో వైరస్ ఉంటే తెలుసుకునే అవకాశం ఉందని, దీని ద్వారా వైరస్ గురించి సంపూర్ణ అవగాహనకు వచ్చే అవకాశం ఉంటుందని వెంకయ్యకి తెలియజేశారు. హైదరాబాద్, ప్రయాగ్ రాజ్ (అలహాబాద్), ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, నాగపూర్, పుదుచ్చేరి, చెన్నైలలో వైరస్ సంక్రమణ ధోరణి గురించి తెలుసుకునేందుకు చేపట్టిన మురుగు నీటి నిఘా వివరాలను తెలియజేసిన డైరక్టర్ జనరల్, ఇది ఎలాంటి పరీక్షలు అవసరం లేకుండానే పూర్తి స్థాయిలో వైరస్ బారిన పడ్డ వారి సంఖ్యను అంచనా వేస్తుందని, అదే సమయంలో పరీక్షలు చేయించుకునే పద్ధతిలో పరీక్షలు చేయించుకున్న వారి సంఖ్య మీద, వైరస్ బారిన పడిన వారి సంఖ్య ఆధారపడి ఉంటుందని తెలిపారు. కోవిడ్–19 మురుగు నీటి నిఘా ద్వారా వ్యాధి యొక్క ప్రస్తుత ఎపిడెమియాలజీని అర్థం చేసుకోవడమే గాక, భవిష్యత్తులో కోవిడ్ –19 వ్యాప్తిని త్వరగా మరియు సులభంగా గుర్తించేందుకు ఒక ఉపయోగకరమైన సాధనంగా పని చేస్తుందని డాక్టర్ మాండే తెలిపారు.వైరల్ కణాలు, వ్యాప్తి ముప్పును పర్యవేక్షించడానికి గాలి నమూనా వ్యవస్థ ఏర్పాటు అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సీఎస్ఐఆర్ దేశంలో వివిధ రంగాల్లో చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాలను డా. మండే బృందం సవివరంగా ఉపరాష్ట్రపతికి తెలిపారు. సీఎస్ఐఆర్ చేస్తున్న కృషిని, పరిశోధనలను ఉపరాష్ట్రపతి అభినందించారు. శాస్త్రవేత్తల కృషిని ప్రత్యేకంగా అభినందించిన ఉపరాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర ప్రభుత్వంతో ఈ విషయం గురించి చర్చించనున్నట్లు ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017

SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును

| మీ డిపాజిట్ పై లభించే వడ్డీ | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మెన్

ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134

రండీ...! త్వర పడండీ...!

# పట్టణ ప్రగతి పనులు వేగం పెంచాలి



**సమీకృత మార్కెట్ లను 6 నెలల్లో పూర్తి చేయాలి**

**మునిసిపాలిటీ లలో ప్రధాన జంక్షన్ ల అభివృద్ధి**

**సెంట్రల్ లైటింగ్,పచ్చదనం పై ప్రత్యేక దృష్టి**

**15 రోజుల్లో ఒక్కో మునిసిపాలిటీ పై ప్రత్యేక సమీక్ష**

**విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

వికారాబాద్,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లు త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అదేశించారని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పట్టటణ ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 4 మునిసిపాలిటీలలో ఇప్పటికే స్థలాలు గుర్తించటం జరిగిందన్నారు. మార్కెట్ కు వచ్చే కొనుగోలు దారులకు ప్రశాంత వాతావరణంలో అన్ని సరుకులు ఒకే దగ్గర కొనుగోలు చేసేలా ఉండాలన్నారు. ఇప్పటికే గజ్వేల్ లో నిర్మితమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నూతనంగా ఎన్నికైన మార్కెట్ చైర్మన్ లు, కమిషనర్ లు, ఎమ్మెల్యేలతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. అన్ని రకాల కూరగాయలు, ధాన్యం, పూలు, పండ్లు, వెజ్, నాన్ వెజ్ లాంటి అన్ని ఒకే దగ్గర లభించేలా ఈ మార్కెట్ లు ఉంటాయన్నారు. తినే పదార్థాలను ఎక్కడ పడితే అక్కడ అమ్మకుండా, ఒక స్వచ్ఛమైన స్థలంలో ఉంచటమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. పట్టణాల్లోనే ముందు 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మునిసిపాలిటీలలో సమీకృత మార్కెట్ లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి మునిసిపాలిటీలో డంపింగ్ యార్డ్, వైకుంఠదామాలను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చెత్త తరలింపు ఆటోలు ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలలో అందుబాటులోకి వచ్చాయన్నారు. వికారాబాద్ మునిసిపాలిటీలో ఎన్టిఆర్, బిజెఆర్ జంక్షన్ లను అభివృద్ధి పర్చాలని, మంత్రి పేర్కొన్నారు. తాండూరు,.పరిగి, కొడంగల్ మునిసిపాలిటీలలో కూడా ప్రధాన జంక్షన్ లు ఆధునికరించాలని, మొక్కలు నాటాలని వాటితో ప్రకృతి శోభ వెల్లివిరియాలని మంత్రి పేర్కొన్నారు. సెంట్రల్ లైటింగ్ తో పాటు పట్టణంలో హరితహారంకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వికారాబాద్ శివారెడ్డి పెట్ చుట్టూ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి సంబంధించి కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మేకల అంగడి కోసం గిరిగిట్ పల్లిలో 5 ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. 15 రోజుల్లో మరొక సారి ఈ అంశాలపై ఒక్కో మునిసిపాలిటీపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా దృష్టిలోకి వచ్చిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తాండూరు, పరిగిలలో డ్వాక్రా బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వికారాబాద్ లో పారిశుద్ధ్య కార్మికుల వేతనాలపై ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే మునిసిపల్ శాఖ డైరెక్టర్ సత్యనారాయణతో ఫోన్ లో మాట్లాడారు. జీతాలు వెంటనే విడుదల అయ్యేలా చూడాలని, కలెక్టర్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. పట్టణ ప్రగతి కింద ప్రతి నెల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీ లకు 148 కోట్ల నిధులు నేరుగా వస్తున్నాయన్నారు. టియూఎఫ్ఐడిసి కింద వికారాబాద్ కు20 కోట్లు, తాండూరు కు 25 కోట్లు, పరిగి కి 15 కోట్లు, కొడంగల్ మునిసిపాలిటీ కి 15 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. 75 కోట్లతో సాగుతున్న టియూఎఫ్ఐడిసి పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మరుగుదొడ్లను కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పౌసుమి బసు, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పైలట్ రోహిత్ రెడ్డి, మహేష్ రెడ్డి, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, మునిసిపల్ చైర్మన్ లు, కమిషనర్ లు పాల్గొన్నారు.

## రియల్ హాట్ స్పాట్ గా భాగ్యనగరం

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని గుర్తించినందునే నగరంలో ఈ రకంగా నిర్మాణ అనుమతుల సంఖ్య పెరిగింది. గత సంవత్సరం టౌన్‌ప్లానింగ్‌కు సమకూరిన ఆదాయంతో పోల్చితే ఈసారి అదనంగా రూ.231 కోట్లకు పెరిగింది. అత్యధికంగా వెస్ట్‌జోన్ పరిధిలో అనుమతులు మంజూరు చేసినట్లు, ఆ తర్వాతి స్థానంలో ఈస్ట్‌జోన్ ఉన్నట్ల అధికారులు తెలిపారు. మాదాపూర్, గచ్చిబౌలీ, రాయదుర్గం, నానక్‌రాంగూడ తదితర ప్రాంతాలు జాతీయ, అంతర్జాతీయ ఐటీ సంస్థలకు కేంద్రాలుగా మారాయి. దీంతో అక్కడ అత్యధికంగా కమర్షియల్ భవనాల నిర్మాణాలు జారీ అయ్యాయ. కూకట్‌పల్లి, దీప్తిశ్రీనగర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో నివాస భవనాలకు డిమాండ్ బాగా పెరిగి, అదే తరహా బడా భవనాల నిర్మాణాల కోసం అనుమతులు జారీ అయ్యాయి. ఒకవైపు కమర్షియల్ భవనాల నిర్మాణాలు జరుగుతుండగా, అంతే వేగవంతంగా నివాసయోగ్యమైన భవనాల నిర్మాణాలు కూడా జరుగుతున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. రియల్ భూమ్ మున్ముందు మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## ఇక కొలువుల జాతర

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జునసాగర్ ఉప ఎన్నిక ఏప్రిల్ 17న జరగనుంది. ఎన్నికల నియమావళి ముగిసిన తర్వాతే నియామక ప్రక్రియ చేపట్టే వీలుంది' అని అధికారవర్గాలు చెప్పాయి.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎందరో నిరుద్యోగులు వెయిట్ చేస్తున్నారు. ఎప్పుడెప్పుడు నోటిఫికేషన్ విడుదల చేస్తారా అని ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సిద్ధం అవుతోంది. సో, అభ్యర్థులు టైమ్ వేస్ట్ చేయకుండా ప్రిపరేషన్ ను మరింత పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే వరకు వెయిట్ చెయ్యకుండా ఇప్పటినుంచే ప్రిపరేషన్ మొదలు పెట్టేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

అదిలాబాద్ జిల్లాకు తలమానికంగా విజయ డెయిరీ యూనిట్ ను నిలిపేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ లోకా భూమారెడ్డి, ఎమ్మెల్యే జోగు రామన్న, జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, మాజీ ఎంపీ నగేశ్, మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రాజేంద్ర, ఎండీ శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ డ్రాఫ్ట్ బడ్జెట్ 2021-22 పై మంత్రి చామకూర మల్లారెడ్డి విశ్లేషణ



వేడిపల్లి, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక %డ% ఉపాధి శాఖ మంత్రువర్యులు చామకూర మల్లారెడ్డి మున్సిపల్ డ్రాఫ్ట్ బడ్జెట్ 2021-22 రివ్యూ చేసి పద్దులను విశ్లేషించి బడ్జెట్ పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ ఎం. శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, %ణజు% శ్రీనివాస్, అకౌంటెంట్ అబ్దుల్ మునీమ్, %ూజు% వినీల్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే స్కూల్స్ రీఓపెన్..!



హైదరాబాద్,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:విద్యారంగంపై కరోనా తీవ్ర ప్రభావమే చూపుతోంది. ఇటీవల రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతన్న నేపథ్యంలో మరోసారి తెలంగాణలో విద్యాసంస్థలను మూసివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకన్న సంగతి తెలిసిందే. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై భయాందోళనలు నెలకొన్నాయి. విద్యా సంస్థలను మూసివేస్తూ ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. అధికారులు ఇంతకు ముందు మాదిరిగానే ఆన్‌లైన్ క్లాసెస్ నిర్వహిస్తున్నారు. అయితే ఆన్‌లైన్ తరగుతుల ద్వారా విద్యను అభ్యసించడంతో చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయాన్ని తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్ పరీక్షల తేదీలు ప్రకటించిన ప్రభుత్వం.. స్కూల్స్ మూసివేసిన సమయంలో పరీక్షల నిర్వహణపై క్లారిటీ ఇవ్వకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో అనిశ్చితి నెలకొంది.అయితే ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఇంటర్ బోర్డ్ రెండు రోజుల క్రితం ఓ క్లారిటీ ఇచ్చింది. మే 1నుంచి పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామంటూ స్పష్టం చేసింది. పరీక్షలను రద్దు చేసి విద్యార్థులందరినీ పాస్ చేసే ఆలోచన ఏమీ లేదంటూ తేల్చి చెప్పింది. ఏప్రిల్ 1, 3 వ తేదీల్లో విద్యార్థులకు నిర్వహించాల్సిన నైతిక విలువలు, పర్యావరణ విద్య పరీక్షలను అసైన్మెంట్ల రూపంలో నిర్వహించనున్నారు. అయితే విద్యాసంస్థలు మూసి ఉండడంతో విద్యార్థులు ఈ రెండు పరీక్షలను ఇంటి వద్దే రాసి వారి కళాశాలల్లో సమర్పించాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి జలీల్ తెలిపారు. అయితే ఏప్రిల్ 7 నుంచి ప్రారంభం కావాల్సిన ప్రాక్టికల్స్ పరీక్షలు మాత్రం వాయిదా పడే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఇక, తాజాగా పదో తరగతి పరీక్షలను కూడా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని అధికారులు భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే వారం పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని అనకుంటున్నట్టుగా ప్రభుత్వ వర్గాలు తెలిపాయని %ణవఎఖఅ జప్త్రతీశీఅఱఎశ్రీవ% పేర్కొంది. ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఈ రకమైన ఆలోచన చేసినట్టు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఆ పత్రిక తెలిపింది. ఇక, మే 17 నుంచి 26 వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలంగాణ ప్రభుత్వం గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నిరుపేద విద్యార్థికి మేయర్ ఆర్థిక సాయం



బాలాపూర్ , మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: అల్మాస్ గూడ ప్రాంతానికి చెందిన యువకునికి ఆర్థిక సాయం అందజేసిన మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ అల్మాస్గూడ లో ఉన్నటువంటి ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గీతం యూనివర్సిటీ లో చదువుతున్న నిరుపేద విద్యార్థి అయిన కోలన్ వరుణ్ రెడ్డికి ఆర్థిక సాయం కార్పొరేషన్ మేయర్ చేతుల మీదగా రెండు లక్షల డైబ్బె రెండూ వేల రెండు వందల రూపాయలు (2,72,200) అల్మాస్ గూడ ప్రాంతానికి చెందిన యువకునికి మంగళవారం నాడు అందజేశారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..... చదువు మనిషికి జీవనం... చదివే జ్ఞానం... చదువుకోవాలని ఇష్టం ఉండాలినీ ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులతో పాటు గురువులను అదేవిధంగా సమాజంలో వినయంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నాయకులు రామిడి రాంరెడ్డి, రామిడి వీర కర్ణరెడ్డి, పన్నాల రాజేందర్, సంరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డదారుల స్టాలిన్..!

చెన్నై, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: ఎంకే అధినేత స్టాలిన్ అధికారాన్ని కైవసం చేసుకునేందుకు అన్ని దారులు వెతుక్కుంటున్నారు. ఇప్పటికే అన్ని సర్వేలు స్టాలిన్ కే అనుకూలంగా ఉన్నప్పటికీ ఏ అవకాశాన్ని స్టాలిన్ చేజార్చుకోదలచుకోలేదు. స్టాలిన్ సీట్ల సర్దుబాటు, కూటమిలో అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గెలుపు గుర్రాలకే టిక్కెట్లను కేటాయించారు. స్టాలిన్ కు ఈఎన్నికలు ప్రతిష్టాత్మకం. పదేళు అధికారానికి దూరంగా ఉండటంతో ఈ ఎన్నికల్లో గెలవకపోతే స్టాలిన్ నాయకత్వంపై అనుమానాలు తలెత్తే అవకాశముంది.ఇక ఏమాత్రం ఓటమికి తావివ్వకుండా ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ ను నియమించుకున్నారు. ప్రశాంత్ కిషోర్ వ్యూహాలనే అమలు చే?స్తున్నారు. ప్రచారంలో కూడా ఎక్కువగా యువతను ఆకట్టుకునేలా స్టాలిన్ చర్యలు తీసుకుంటున్నారు. తన కుమారుడు ఉదయనిధినికూడా స్టార్ క్యాంపెయినర్ జాబితాలో చేర్చారు. దీంతో పాటు అనేక హామీలను ప్రకటించి స్టాలిన్ అన్ని వర్గాలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు.అయితే ఇందులో విచిత్రమేంటంటే.. డీఎంకే చరిత్రలో ఎన్నడూ లేని నిర్ణయాన్ని స్టాలిన్ తీసుకున్నారు. కరుణానిధి ఫక్తు నాస్తికుడు. ద్రవిడ ఉద్యమ నేత పెరియార్ రామస్వామికి నిజమైన వారసుడినని కరుణానిధి ప్రకటించుకున్నారు. కరుణానిధి ఎప్పుడూ ఆలయాల సందర్శనకు వెళ్లలేదు. ఏ ఎన్నికల్లోనూ కరుణానిధి హిందూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేయలేదు. ఆయన తన కంటూ ఒక అజెండాతో ముందుకు వెళ్లారు.కానీ ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని భావిస్తున్న స్టాలిన్ హిందూ ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. తండ్రి కరుణానిధి సిద్ధాంతాలను పక్కన పెట్టిన స్టాలిన్ తమిళనాడులో హిందూ ఆలయాల అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం ఇప్పుడు పార్టీలోనే చర్చనీయాంశమైంది. ఇక తీర్థయాత్రలకు వెళ్లే వారికి ఇరవై ఐదేళ్ల నుంచి లక్ష రూపాయల వరక ఆర్థిక సాయాన్ని కూడా స్టాలిన్ ప్రకటించారు. స్టాలిన్ ఎన్ని హామీలు ఇచ్చినా ఈ ఒక్క హామీ మాత్రం తమిళనాడులో ట్రెండింగ్ అవుతుంది.



# కేరళలో త్రిపుర ప్లాన్

తిరువనంతపురం, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:భారతీయ జనతా పార్టీకి తన కంటూ ఒక వ్యూహం ఉంటుంది. రాష్ట్రాలు మారినప్పుడు వ్యూహాలు మారుస్తూ ఉంటుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా తన బలం పెంచుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తుంటుంది. త్రిపురలో బీజేపీ అలాగే సక్సెస్ అయింది. దశాబ్దాల పాటు ఉన్న కామ్రేడ్ల కంచుకోటను బీజేపీ త్రిపురలో బద్దలు కొట్టగలిగింది. ఇప్పుడు అదే వ్యూహాన్ని కేరళలో అమలు చేసేందుకు సిద్ధమయింది.త్రిపుర బీజేపీకి ఒక మోడల్. ఎందుకంటే ఊహించని విధంగా త్రిపురలో కమ్యునిస్టులను పక్కనపెట్టి అధికారంలోకి వచ్చింది. అక్కడ ఏవైతే వ్యూహాలు అమలు చేశారో వాటినే కేరళలో కూడా అమలు చేయాలని బీజేపీ సిద్ధమయిపోయింది. 2018లో త్రిపురలో విజయం సాధించడానికి దాదాపు మూడేళ్ల కృషి ఉంది. కేరళలోనూ బీజేపీ దాదాపు రెండేళ్ల నుంచి క్షేత్రస్థాయిలో బలం పెంచుకునేందుకు ప్రయత్నిస్తుంది.త్రిపుర తరహాలోనే ఇక్కడ కేరళలో క్రిస్టియన్ ఓటర్లను ఆకట్టుకునేందుకు బీజేపీ ప్రత్యేక వ్యూహాన్ని రచించింది. త్రిపురలోనూ ఎన్నికలకు ముందు క్రిస్టియన్ మతానికి చెందిన వారిని పెద్ద సంఖ్యలో బీజేపీ పార్టీలో చేర్చుకుంది. వారికి అనుకూలమైన హామీలను ప్రకటించింది. ఇప్పుడు కేరళలో కూడా క్రిస్టియన్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలను ప్రారంభించింది. గత ఏడాది జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ క్రిస్టియన్లకు పెద్ద సంఖ్యలో టిక్కెట్లను ఇచ్చింది.ఇప్పుడు కూడా హిందూ ఓట్లతో పాటు బీజేపీ క్రిస్టియన్ల ఓట్లకు కూడా కేరళలో గాలం వేస్తుంది. ఇప్పటికే క్రిస్టియన్ మత పెద్దలు మోదీని స్వయంగా కలసి తమ సమస్యలను వివరంచారు. కేరళలో ముస్లిం ఓటర్లు దాదాపు 20 శాతం ఉన్నారు.

ఇప్పటి వరకూ వారు ఎల్డీఎఫ్, యూడీఎఫ్ లకు మద్దతుదారులుగా ఉన్నారు. వారంతా ముస్లింలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, ప్రయోజనాలు కల్పించడంతో క్రిస్టియన్లు కేరళలో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి వారిని దగ్గరకు తీసే ప్రయత్నం చేస్తుంది. మరి బీజేపీ త్రిపుర వ్యూహం కేరళలో వర్క్ అవుట్ అవుతుందా? లేదా? అన్నది వేచి చూడాలి.

## ఎర్రవల్లి గ్రామంలోని నర్సరీలో మొక్కల కంటే పిచ్చి మొక్కలు ఎక్కువ: డిఆర్ డిఏ కృష్ణన్




వికారాబాద్ మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:నర్సరీలో మొక్కల పెంపకము కంటే పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరుగుతున్నాయని డిఆర్ డిఎ కృష్ణన్ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో కూరగాయల పందిరి హరితహారం పశువుల షెడ్లు కళ్ళాలను ఎంపీడీవో సుభాషిణి ఏపీవో శ్రీనివాసులతో కలిసి ఎర్రవల్లి గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో చాలా వరకు కాళీ బెడ్లు దర్శనమిస్తున్నాయని వాటిలో విత్తనాలు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులకు ఆర్థిక ఆదాయాన్నిచ్చే మొక్కలు మునగ అవీష బొప్పాయి కరివేపాకు వంటి మొక్కలను పెంచాలని సూచించారు. డ్వాక్రా మహిళలకు ఉపయోగపడే ఆర్థిక ఆదాయ పనులను వివరించారు. గురువారం జరిగే సమావేశంలో కూరగాయల పందిళ్ళు ఉపాధి హామీ పనులు వంటి విషయాల గురించి చర్చిద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లమ్మ హనుమంతు గఫార్ ఏపిఓ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ మధుకర్ రెడ్డి, ఎర్రవల్లి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఈజీఎస్ నవీన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మళ్లీ ప్రజల్లోకి కేసీఆర్

హైదరాబాద్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ లో సీఎం కేసీఆర్ 2018 ఎన్నికల తర్వాత ఇప్పటివరకు ప్రజల్లోకి వెళ్లలేదు. వాస్తవానికి 2014లో ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన ముఖ్యమంత్రి హోదాలో ప్రజల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమైన సందర్భం అంటూ ఏమీ లేదు. ఎక్కడో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేస్తే ఆ బహిరంగ సభలో ఆయన ప్రసంగం చేయడం మినహా పెద్దగా ప్రజల్లోకి వెళ్లి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్న పరిస్థితి ఎప్పుడూ లేదు అనే సంగతి అందరికి తెలిసిందే.అయితే ఇప్పుడు సీఎం కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లడానికి సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో ఇప్పటి వరకు ఉన్న రాజకీయం వేరు ఇప్పటి నుంచి ఉండే రాజకీయం వేరు. అందుకే సీఎం కేసీఆర్ కాస్త ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. అందుకే సీఎం త్వరలోనే ప్రజల్లోకి వెళ్లడానికి మార్గం వెతుకుతున్నారని సమాచారం.ఈ నేపథ్యంలోనే ఆయన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నేరుగా ప్రజలతో మమేకమయ్యే అవకాశాలు ఉండవచ్చు అని తెలుస్తుంది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు ఉన్నాయి ఏంటి అనే దానిపై సీఎం కేసీఆర్ నేరుగా పరిశీలించే అవకాశం ఉందని తెలుస్తుంది. అంతేకాకుండా రైతులతో నియోజకవర్గాల వారీగా సీఎం కేసీఆర్ సమావేశం కావచ్చు అని తెలుస్తుంది. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సీఎం కేసీఆర్ పర్యటన చేయనున్నారు

# షర్మిలతో పొంగులేటీ..!

ఖమ్మం, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో వైయస్ షర్మిల పార్టీ ఏర్పాటు చేస్తే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎటు వెళ్తారు ఏంటనే దానిపై స్పష్టత రావడం లేదు. ప్రస్తుతం ఆయన టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారు. అయితే ఆయనకు టిఆర్ఎస్ పార్టీలో పెద్దగా ప్రాధాన్యత లభించడం లేదు అనే ఆవేదన ఆయన అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఆయనకు బలమైన వర్గం ఉంది. టిఆర్ఎస్ పార్టీలో చాలా మంది నేతలు ఆయనతో సన్నిహితంగా ఉంటారు.అభిమానులు కూడా జిల్లా వ్యాప్తంగా ఉన్నారు. నల్గొండ జిల్లాలో కూడా ఆయనకు అభిమానులు బలంగానే ఉన్నారు. ఖమ్మం పార్లమెంట్ లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా మంచి మెజారిటీతో ఆయన ఎంపీగా విజయం సాధించే అవకాశం ఉంటుంది. అందుకే ఇప్పుడు ఆయన విషయంలో షర్మిల చాలావరకు ఆసక్తి చూపిస్తున్నారని సమాచారం. వాస్తవానికి వైఎస్ కుటుంబంపై అభిమానం ఆయనకు ఎక్కువగా. విషయంలో ముఖ్యమంత్రి జగన్ కూడా చాలా సన్నిహితంగా ఉంటూ ఉంటారు. అందుకే షర్మిల పార్టీలోకి ఆయన వెళ్లే అవకాశం ఉందని తెలుస్తుంది. షర్మిలకు జగన్ కు మధ్య విభేదాలు ఉంటే మాత్రం ఆయన పార్టీలోకి వెళ్లకపోవచ్చు అంటున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైఎస్ షర్మిల తెలంగాణలో రాజకీయాన్ని మార్చే అవకాశం ఉండవచ్చు. మరి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. అయితే పొంగులేటి శ్రీనివాసరెడ్డి త్వరలోనే షర్మిలతో సమావేశం అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు.

**లేఖలు రాస్తున్న షర్మిల**

తెలంగాణలో వైయస్ షర్మిల పార్టీ ఏర్పాటుకు సంబంధించి ఏప్రిల్ 9న ఒక స్పష్టత రానుంది. ఏప్రిల్ 9న ఆమె ఖమ్మంలో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ భారీ బహిరంగ సభకు భారీగా జనసమీకరణ కూడా చేసే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే కొంతమంది వైఎస్ కుటుంబంతో సన్నిహితంగా ఉండే వారిని ఆమె ఆహ్వానించినట్లు సమాచారం. టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కొంతమంది వైఎస్ అభిమానులకు ఆమె లేఖ రాసినట్లు సమాచారం. అలాగే ఆహ్వాన పత్రాలను కూడా వాళ్లకు



అందించినట్లు తెలుస్తుంది. ఖమ్మం సభకు సంబంధించి భారీ ఆలోచనలతో ముందుకు వెళుతున్నా అని దీనిని విజయవంతం చేయాలి అని కోరారట. వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానులు అందరూ కూడా కలిసి రావాలని ఇది ఒక ప్రభంజనం గా ఉండాలి అని షర్మిల కోరుతున్నారు.నేపథ్యంలోనే ఆమె దూకుడుగా అడుగులు వేస్తున్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొంతమంది నాయకులకు కూడా ఆమె లేఖ రాసినట్లు తెలుస్తోంది. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ వైఎస్ కుటుంబంతో ఉన్న అనుబంధాలు నెమరువేసుకుంటూ ఈ లేఖలు రాస్తున్నారు. మీరు సభకు రావాల్సిందిగా ఆమె కాస్త గట్టిగానే అడుగుతున్నట్లు సమాచారం. మరి వాళ్ళు వస్తారా లేదా అనేది చూడాలి. ఇక ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీలో ఉన్న కొంత మంది నేతలు కూడా ఖమ్మంలో ఆమె వైపు చూస్తున్నారని తెలుస్తోంది.

# టీఎస్ పీఎస్సీ నియామకంపై కసరత్తు

హైదరాబాద్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌తోపాటు ఇతర సభ్యుల నియామకంపై కసరత్తు ఎక్కడి వరకు వచ్చింది? పరిశీలనలో ఉన్న పేర్లకు ఓకే చెబుతారా? మరో ఉద్యోగ సంఘం నేతకు చోటు దక్కబోతుందా? తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ పదవి గత ఏడాది డిసెంబర్‌లో ఖాళీ అయింది. కమిషన్‌లో ప్రస్తుతం ఒక్కరే సభ్యుడుగా ఉన్నారు. ఈ పోస్టులను ప్రభుత్వం ఎప్పుడైనా భర్తీ చేయొచ్చన్న ప్రచారం జరుగుతోంది. వివిధ కార్పొరేషన్లు.. నామినేటెడ్ పోస్టుల నియామకాలు చేపట్టాలని సర్కార్ నిర్ణయించడంతో.. ఆ జాబితాలో తెలంగాణ పబ్లిక సర్వీస్ కమిషన్ కూడా ఉంటుందని చెబుతున్నారు. ఛైర్మన్ సహా సభ్యుల ఎంపికపై ఫోకస్ కూడా పెట్టారట. రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వివిధ ప్రభుత్వ విభాగాలలో ఉన్న ఖాళీల చిట్టా తెప్పించుకుంటోంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు చేపట్టాల్సి ఉంటే.. ముందుగా టీఎస్ పీసీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సి ఉంటుంది. ఛైర్మన్ ఇతర సభ్యులు ఉంటేనే కొత్త నోటిఫికేషన్లకు మార్గం సుగమం అవుతుంది. ఇప్పటికే టీఎస్పీసీసీ ఛైర్మన్ పోస్ట్‌పై ఒక మాజీ పోలీస్ అధికారి సహా అనేకమంది పేర్లు చర్చలోకి వచ్చాయి. ఈసారి కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా టీఎన్జీవోఉద్యోగ సంఘం మాజీ నేతకు అవకాశం ఉంటుందని ప్రచారం జరుగుతోంది. టీఎన్జీవో అధ్యక్షులుగా పనిచేసిన స్వామిగౌడ్, దేవీప్రసాద్‌లకు పదవులు దక్కాయి. స్వామిగౌడ్ ప్రస్తుతం బీజేపీకి వెళ్లిపోయారు. వీరిద్దరి తర్వాత అధ్యక్షుడిగా పనిచేసిన కారెం రవీందర్‌కు ఎలాంటి పోస్ట్ దక్కలేదు. శ్రీనివాస్‌గౌడ్‌ను సైతం కేబినెట్‌లోకి తీసుకున్నారు. ప్రస్తుతం కారెం పేరు ఉద్యోగ సంఘాల్లో చర్చకు వస్తోంది. ఆయన కూడా ఇటీవలే సీఎం కేసీఆర్‌ను కలిశారట. సీఎంఓలో బయోడేటా అందజేసినట్టు చెబుతున్నారు. మొన్నటి వరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ఉద్యోగ సంఘం నేత విఠల్ పనిచేశారు. ఇప్పుడు ఆ ప్లేస్‌లో రవీందర్‌కు ఛాన్స్ ఇస్తారని అనుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో టీఎన్జీవోసీఎం కేసీఆర్ ప్రశంసించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ పరిశీలించిన ఉద్యోగులు ఈ దఫా కారెం వంతు వస్తోందని లెక్కలు వేసుకుంటున్నారు. అయితే ఆ ప్రకటన ఎప్పుడో వేచి చూడాలి.

# సీతమ్మ సాగర్ నిర్వాసితుల కష్టాలు ఇంతింత కాదయా..



ఖమ్మం, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:సీతమ్మ సాగర్ ప్రాజెక్టుతో నిర్వాసితులుగా మారే తమకు న్యాయం చేశాకే.. ప్రాజెక్టు, కరకట్టలు, బండ్స్, కాల్వల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించక ముందే నిర్వాసిత రైతులకు తగిన పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం డిమాండ్ చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం గ్రామంలో సుమారు 170 ఏండ్ల కిందట నిర్మించిన దుమ్ముగూడెం ఆనకట్ట నుంచి 200 మీటర్ల దిగువన సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణం చేపట్టనున్నారు. అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం వద్ద రూ.2,632 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే ఈ బ్యారేజీని 2022 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. అయితే, గోదావరి నదికి అడ్డంగా నిర్మించే రన్ ఆఫ్ రివర్ జలవిద్యుత్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని వేలాది మంది ఆదివాసీల జీవితాలు ఛిన్నాభిన్నం కానున్నాయి. ఈ నేపథ్యంలోనే అశ్వాపురం, చర్ల, మణుగూరు, దుమ్ముగూడెం మండలాల్లోని అడవిబిడ్డలు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. జీవనాధారమైన పంట పొలాలను పోగొట్టుకొని కుటుంబాలను ఎలా పోషించుకోవాలని నిర్వాసితులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గిరిజనులు పంట పొలాల్లో విద్యుత్ మోటార్లు, నీటి గుంటలు, పైపులైన్లు వేసుకొని ఎంతో అభివృద్ధి చేసుకున్నారు. ఇప్పుడు ప్రాజెక్టు పేరుతో ఆ భూములను ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తోంది. ఒకటి, రెండు ఎకరాలున్న రైతుల భూములు స్వాధీనం చేసుకుంటే వారి మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఎకరానికి రూ.25లక్షల పరిహారం (అవార్డ్) ఇవ్వాలని గిరిజన రైతులు డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం కేవలం రూ.6 లక్షలతో సరిపుచ్చే యత్నాలు చేస్తున్నట్టు రైతుసంఘం నేతలు ఆరోపిస్తున్నారు. అంతేకాదు, అనేక గ్రామ సభల్లో రైతులు ప్రాజెక్టు వివరాలు, పరిహారం ఇవ్వలేదని రెవెన్యూశాఖ అధికారులను నిలదీశారు. ఈ నేపథ్యంలోనే బలవంతంగా సర్వే చేయడాన్ని రైతులు ప్రతిఘటిస్తున్నారు. భూమి కింద భూమి ఇవ్వాలి. ఎంత భూమి తీసుకుంటే అంత ఇవ్వాలి. భూమి ఇవ్వకుండా.. ఏదో చేస్తామని బలవంతంగా లాక్కుంటే మాత్రం ఊరుకోం. ఎంతటి పోరాటానికైనా మేము సిద్ధం.ఐదెకరాల భూముంటే మూడెకరాలు ఉన్నట్టుగా చూపించారు. రెండు నెలల్లో దరఖాస్తులు చేసుకోమన్నారు. దరఖాస్తులు ఇచ్చేందుకు సబ్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర పడిగాపులు కాశాం. రైతులను హీనంగా చూస్తున్నారు. కనీసం లోపలికి కూడా రానీయలేదు. కరోనా పేరుతో అప్లికేషన్లు కూడా తీసుకోకుండా.. గుమ్మం దగ్గర పడేసి పొమ్మన్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా అందలేదంటున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 2,900 ఎకరాల భూమి సేకరించాలి. ఇంకా సర్వే దశలోనే ఉంది. ఈ ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి ఇంతవరకూ ఎటువంటి అవార్డు ప్రకటించలేదు. చర్ల మండలంలో రెండు గ్రామాల్లో మాత్రమే గ్రామసభలు పెట్టి వివరించామంటున్నారు.




# ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 31, మార్చి 2021


# స్వతంత్ర న్యాయవ్యవస్థ కోసం

రాజులను త్రోసిరాజనే రోజులివి. కుర్చీకింద తివాచీ గుంజి పడేయడానికి విఠలాచార్య జానపద సినిమాల్లో వలే మాంత్రికులు ప్రయత్నిస్తూ ఉంటారు. చిన్నబడి హెడ్ మాస్టర్ కుర్చీకూడా ఈ కుట్రలకు అతీతం కాదు. భారత ప్రధాన న్యాయమూర్తిని నియమించే అధికారం నామమాత్రపు దేశాధినేతైన రాష్ట్రపతిదే. ఎంత నియంత అయినా న్యాయమూర్తులుగా తమకు తోచిన వారిని నియమించే అధికారం ప్రధానికి లేదు. అప్పటి ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేసే దాకా ఫైలు కదలదు. కనుకనే తన వారసుడి నియామక లాంఛనాలు మొదలు పెట్టాలని సిజెఐ బాబ్డేని కేంద్రం కోరవలసి వచ్చింది. ఆ సిఫార్సు ఆలస్యం అయ్యే కొద్దీ అనేక అనుమానాలు తలెత్తుతాయి. పాలకులు నియంతలైతే న్యాయవ్యవస్థను కూడా బెంబేలెత్తిస్తారు. న్యాయవ్యవస్థపై అదుపుకోసం పాలకులు పోరాడుతూనే ఉంటారు. వారి నుంచి ఆత్మరక్షణ కూడా న్యాయవ్యవస్థ బాధ్యతే. ఏది ఏమైనా, ఎందుకైనా సుప్రీంకోర్టు న్యాయమూర్తి పైన తీవ్ర ఆరోపణలు వచ్చినపుడు, అదీ ముఖ్యమంత్రి వంటి బాధ్యతాయుత వ్యక్తినుంచి వచ్చినపుడు వాటిని విచారించక తప్పదు. రూల్ ఆఫ్ లా, సుప్రీంకోర్టు స్వయంగా నిర్దేశించుకున్న విధాన ప్రక్రియలను అనుసరించి అంతర్గత విచారణ జరిపి, ఆరోపణలు నిలబడలేదన్నారు. విచారణ ఏ విధంగా వీగిపోయిందో వివరించలేదు. కాన్ఫిడెన్షియల్ అన్నారు. అధికార రహస్యం అనలేదు కాని అంతర్గత గోప్యత అన్నారు. సర్వోన్నత న్యాయస్థానమే విచారణ అత్యంత గోప్యం అన్న తరువాత సమాచార హక్కు సంగతేమిటి అని అడిగి ఏం ప్రయోజనం? జస్టిస్ రమణ ధర్మాసనం ఒక మంచి పనిని పట్టుబట్టి ప్రారంభించింది. రాజకీయ నాయకులపై క్రిమినల్ నేరాలను సత్వరం విచారించి ఏడాదిలో అటో ఇటో తేల్చాలని హైకోర్టులను ఆదేశించింది. తనపై 32 క్రిమినల్ కేసులున్నాయని ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పెషల్ కోర్టుల ముందు పదేపదే హాజరు కాకతప్పని పరిస్థితులు వచ్చాయి. దీనికి ప్రతి స్పందనగా జస్టిస్ రమణపై ఆరోపణలు చేసారని అనుమానాలు వచ్చినా ఆ మాట అనడానికి తగిన ఆధారాలు లేవు. ఈ ఆరోపణల వల్ల న్యాయవ్యవస్థ సంక్షోభంలో పడి ఎవరిని అనుమానించాలో ఏది నిజమో తెలియని సందిగ్ధ స్థితి కొంతకాలం కొనసాగింది. మొత్తానికి ఈ తీవ్ర ఆరోపణల అడ్డంకి తొలగిన తరువాతనే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణను తదుపరి సిజెఐగా నియమించాలని సిఫార్సు చేసారు. ఆ దస్తావేజు సుప్రీంకోర్టు నుంచి కేంద్ర ప్రభుత్వ అంగీకారానికి వెళ్లింది. అక్కడినుంచి రాష్ట్రపతి ద్వారా నియామకం జరగకుండా ఆపే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉందా అంటే నూటికి నూరు పాళ్లు లేదు. అందరికన్నా సీనియర్ న్యాయమూర్తినే ఎంపిక చేయక తప్పదనేది అలిఖిత రాజ్యాంగ సంప్రదాయం. ప్రధాన న్యాయమూర్తిని ఈ విధంగానే నియమించాలని రాజ్యాంగంలో లేదు. కాని ప్రభువుల ఇష్టాయిష్టాలకు వదిలేయకూడదు. తనను నియమించిన పాలకుడికి రుణపడి విధేయులుగా ఉండడానికి సిజెఐ పదవి దయతలిచి ఇచ్చే కార్పొరేషన్ చైర్మన్ పదవి కాదు. 65 సంవత్సరాలు వచ్చేదాకా న్యాయమూర్తినిగానీ ప్రధాన న్యాయమూర్తిని గానీ తొలగించడానికి వీల్లేదు. తమ ఆజ్ఞానుసారం తీర్పులు ఇవ్వనందుకు తొలగించడానికో పదవీకాలాన్ని ఇష్టం వచ్చినట్టు తగ్గించడానికో వారేమీ సమాచార కమిషనర్‌లు కాదు. అదే వారి స్వతంత్రత. వారు ఎవరికీ భయపడే అవసరం లేదు. ఎవరికీ రుణపడి ఉండే అవసరం అంతకన్నా లేదు. అందరికన్నా వరిష్ట న్యాయమూర్తిగారే ప్రధాన న్యాయమూర్తి కావలసిందే. అట్లాకాకుండా పోయిన రెండు సంఘటనలు పూర్వదురాచారాలుగా చరిత్రలో మిగిలిపోయాయి. 1973లో ఇందిరాగాంధీ ముగ్గురు సీనియర్ న్యాయమూర్తులు జైశంకర్ మణిలాల్ షెలాత్, ఎఎన్ గ్రోవర్, కెఎస్ హెగ్డేలను త్రోసిరాజని నాలుగో జూనియర్ అజిత్ నాథ్‌రేకి సర్వోన్నత న్యాయాధిదేవత స్థానంలో పట్టం గట్టారు. ఇందిర అభిమానాన్ని రే గారు ఏ విధంగా అంతగా చూరగొన్నారు? మన రాజ్యాంగం అమలు అయిన తరువాత ఢిల్లీ సుల్తానులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు మధ్య సర్వాధిపత్యం కోసం సంఘర్షణ సాగింది. పాలకుల శాసనాలు రాజ్యాంగ వ్యతిరేకమని కోర్టులు కొట్టేయడం, వాటిని నిర్వీర్యం చేస్తూ పార్లమెంటులో శాసనాలు చేయడం, అవి మళ్లీ కోర్టు ముందు బోనులో నిలబడడం జరుగుతూ వచ్చింది. ఆ ఘర్షణకు 1973లో కేశవానంద భారతి కేసులో తెరపడింది. 'మీరు రాజ్యాంగంలో ఏ నియమాన్నైనా ఏ భాగాన్నయినా మార్చుకోండి, మీకు అధికారం ఉంది. కాని, భారత రాజ్యాంగానికి మౌలిక స్వరూపం ఒకటి ఉంది, దాన్ని మాత్రం భ్రష్టు పట్టించకండి' అని సర్వోన్నత న్యాయస్థానం మహోన్నతమైన తీర్పు చెప్పింది. ఆ తీర్పుతో విభేదించి, పార్లమెంటు మీద ఆ పరిమితి విధించే అధికారం లేదంటూ అసమ్మతి తీర్పు రచించడం రే పదోన్నతికి పూలబాట పరిచింది. ఆ తరువాత బ్యాంకుల జాతీయాకరణ కేసులో మెజారిటీ న్యాయమూర్తులు ఆ చట్టం చెల్లదని కొట్టేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా అసమ్మతి తీర్పుఇచ్చిన రే కి పదవి పక్కా అయిపోయింది. ఏ దస్తావేజు ఏ రాత్రి పంపినా చేవ్రాలు చేయడానికి రాష్ట్రపతి సిద్ధంగా ఉంటే, సుప్రీంకోర్టే మనం చెప్పినట్టు వింటూ ఉంటే ఇంక కావలసిందేముంది? అడిగేది ప్రతిపక్షాలే కనుక వారిని జైలుకు పంపేశారు. మిగిలినవారంతా మన భక్తులే కనుక ఏ చట్టమైనా చేసుకోవచ్చు. లోక్‌సభ అయినా, పెద్దల రాజ్యసభ అయినా వడ్డించేవారు మనవారైతే మనకు ఓటు వేసే వారు పని మీద బయటికిపోయినప్పటికీ అన్ని ఐసావిట్ ఐసావిట్‌లే కదా. నియంతలు జన్మించడానికి కావలసిన వాతావరణం ఏమంటే అడిగేవాడెవడూ లేకపోవడమే. ఇందరు చెప్పినట్టు వింటూ ఉంటే ఇందిర నియంత కాకుండా ఉంటారా? ఎమర్జన్సీ విధించారు. అప్పుడు ఆమెకు రాజద్రోహం కేసులు పెట్టవచ్చని తెలియదు. అనుయాయులు ప్రతికూలురను మాయం చేస్తుంటే అదే కరెక్టని పాలకులు అనుకునేవారు. ప్రధానికి సలాం కొడితే చాలు అని తెలుసుకున్న ముఖ్యమంత్రులు హాయిగా రాష్ట్రస్థాయి నియంతలయి పోయారు. ఎవర్నైనా చంపేయొచ్చు, ఎవర్నైనా దాచి పెట్టవచ్చు. అటువంటి అధికారం లేదని, ఎమర్జన్సీలో హక్కులు తాత్కాలికంగా రద్దు చేసినా, ప్రాణాలు తీయడం, అక్రమంగా బంధించడం రాజ్యాంగబద్ధం కాదంటూ అయిదారు హైకోర్టులు భయపడకుండా తీర్పు చెప్పాయి. అవన్నీ సుప్రీంకోర్టుకు చేరాయి. మరి ప్రధాన న్యాయమూర్తి మన వైపు ఉన్న తరువాత అనుకున్న రీతిలో న్యాయం జరగకుండా ఉంటుందా? ఆ హైకోర్టులన్నీ తప్పనీ, హక్కులన్నీ రద్దు చేసుకునే అవకాశం రాజ్యాంగంలో పుష్కలంగా ఉందని జస్టిస్ ఏఎన్ రే గారి అధ్వర్యంలో పెద్దలంతా కలిసి న్యాయం చెప్పారు. మాన్యవరులే ఇంత పని చేసిన తరువాత ఇక సామాన్యుని స్వేచ్ఛకు దిక్కేమిటి? అయితే సుప్రీంకోర్టు ధర్మాసనంలో గొంతెత్తి పాలకులకు నిజమేమిటో చెప్పిన ఒకే ఒక్క న్యాయవీరుడు ఉన్నాడు. ఆయనే జస్టిస్ హన్స్ రాజ్ ఖన్నా. ఆర్టికల్ 21ను సస్పెండ్ చేయడం అంటే తాత్కాలికంగా చంపేయడం అవుతుందనీ ఎమర్జన్సీలో జీవించే హక్కు సస్పెండ్ చేసినపుడు పోలీసులు చంపేసిన వ్యక్తికి ఎమర్జన్సీ తరువాత ప్రాణం పోయడం పోలీసులకు సాధ్యమా? ప్రకృతి విరుద్ధమైన ఈ నియమం రాజ్యాంగ సమ్మతం ఎలా అవుతుందని అడిగాడా మహానుభావుడు. ప్రపంచం మొత్తం ఆయన ధర్మాలోచనను కొనియాడింది. ఖన్నా తన సోదరికి ఫోన్ చేసి 'నేనీరోజు ఇచ్చే తీర్పు నన్ను ప్రధాన న్యాయమూర్తి కానీయదు' అని అప్పుడే చెప్పుకున్నారట. అయినా పదవికోసం అర్రులు చాచకుండా తన అభిప్రాయాన్ని నిర్ద్వంద్వంగా చెప్పిన సాహసి ఆయన. ఆయన అనుకున్నట్టే ఇందిరమ్మ 1976లో ప్రధాన న్యాయమూర్తి పదవి ఖన్నాకు కాదని జూనియర్ జస్టిస్ బేగ్‌కు ఇచ్చింది. ఈ అసమ్మతి తీర్పు ఇచ్చినందుకు ఖన్నా ఎప్పుడూ బాధ పడలేదు. మరోవైపు అన్యాయమైన తీర్పును ఇచ్చిన ఆనాటి న్యాయమూర్తుల్లో చాలామంది తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పుకున్నారు. భయపడేవాడు న్యాయం చెప్పడు. ప్రధానులు జోక్యం చేసుకోవడానికి వీల్లేని, ముఖ్యమంత్రులు విర్రవీగడానికి వీల్లేని న్యాయపరమైన రాజ్యాంగ పరమైన వ్యవస్థలకు పునాదులు ఖన్నావంటి వ్యక్తులు. వీళ్లు వ్యక్తులు కాదు, శ్రీశ్రీ చెప్పినట్టు 'వ్యక్తికి బహువచనం శక్తి'. మన రాజ్యాంగానికి కావలసింది ఎఎన్‌రేలు కాదు. హంసరాజ్ ఖన్నా వంటి రక్షకులు. ఎటువంటి నియంతలు ఏలడానికి వచ్చినా, ఇవ్వాళ కొన్ని లక్షలమంది బతికి ఉంటున్నారంటే దానికి ఖన్నా కలం కారణం. ఖన్నాను తయారుచేసే వ్యవస్థలు ముఖ్యం. రాజకీయ రాజ్యాంగపదవీ ధరుల ప్రయోజనాలకు అతీతంగా, ఒక పద్ధతి ప్రకారం, దశాబ్దాలుగా నెలకొన్న రాజ్యాంగ సంప్రదాయం ప్రకారం, ఒక సదాచారంగా వ్యవస్థీకృత విధానమైన- తదుపరి సీనియర్‌ను ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలన్న నియమాన్ని మోదీ ఆమోదించి తీరాలి. మరో మార్గం లేదు. జస్టిస్ రమణను ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలన్న సిఫార్సును పాటించాలి. ఎందుకంటే న్యాయవ్యవస్థ స్వతంత్రత కోసం. న్యాయవ్యవస్థ ఔన్నత్యానికి రెండు గండాలున్నాయి. ఒకటి సీనియర్లను కాదని జూనియర్లను నియమించే అఘాయిత్యంబీ రెండు- న్యాయమూర్తులను విరమణానంతర వైభవాలతో ఊరించడం. ఎంపీలు, గవర్నర్లు, ఎన్‌హెచ్‌ఆర్‌సి కుర్చీలు, వాటికి అనుబంధంగా ఢిల్లీ సుల్తానుల రాజప్రాసాదాలు, విలాసవంతమైన రథాల్లో ఊరేగింపుల కోసం న్యాయాన్ని బలి చేయని న్యాయమూర్తులు మనకు అవసరం. రాజ్యాంగరక్షక తత్వమైన న్యాయవ్యవస్థ స్వతంత్రతను రక్షిస్తే అది నియంతలనుంచి రాజ్యాంగాన్ని రక్షించి మనను కాపాడగలుగుతుంది. రాజ్యాంగో రక్షతి రక్షితః.



## నిరసన వేడి

ఎండ వేడిమి ఒకపక్క
ఉక్కు సెగ మరోపక్క
బ్యాంకు నిరసన బావుటా
ఎగురుతోంది ఇటుపక్క
రైతుల పోరు పొగ
ఆవిరవనేలేదు చుట్టుపక్క
సమ్మెల రాజ్యంలో
బాదుడు బందీలు
సద్దుమనగనే లేదు ఏ పక్క
అంతటా వాడీ వేడి
నినాదాల ఊబకాయంతో
కదలలేని సర్కారు బరువు
కదపలేని పరిస్థితులు
మనిషి మనిషిలో తెగువ
కష్టాల కడలి ఈదేందుకే
బైఠాయింపులు అటుపక్క
బతుకును మెలిపెట్టే
కిరాయితనం నిసిలో
దిక్కు తోచని వైనం ఈపక్క
వేలం పాటలో వ్యవస్థని
బొమ్మలా నిలబెడుతుంటే
ఎంత పాడాలో తెలియని
సగటు మనిషి కన్నీటి పాట
కనికరమే లేని ఏలికల్లో
చీలికలౌతున్న జీవనసరళి
సమ్మె బాట పడితేగాని
సాఫీగా సాగని జీవిత మజిలీ
అంతటా నిరసన వేడి
నరనరాన్ని తట్టి లేపుతోంది
ఉత్తేజాన్ని ఉరకలేయిస్తోంది.

..ఎ

# గ్రహణం వీడని ఆర్థికం



కరోనా విషక్రిమి తగ్గినట్టే తగ్గి మళ్ళీ భీకరంగా విజృంభిస్తోంది. ఆ మహమ్మారి నుంచి ఆర్థిక వ్యవస్థకు ఏర్పడిన ముప్పు మరింతగా తీవ్రమవుతోంది. శీఘ్రం ఆర్థికాభివృద్ధి, ఉద్యోగాల కల్పన చక్రీయ ప్రక్రియను పునః ప్రారంభించడం ఎలా అన్నదే ఇప్పుడు మన ముందున్న సవాల్. నోట్ల రద్దు, వస్తు సేవల పన్ను, లాక్‌డౌన్‌ల మూలంగా దేశ ఆర్థిక వ్యవస్థ, ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుదేలయిపోయాయి. ఉద్యోగ కల్పన, కొత్త ఉద్యోగాల సృష్టిలో హెచ్చు భాగం చిన్న పరిశ్రమల ద్వారానే జరుగుతున్నందున కొవిడ్ విలయంలో వాటికి సంభవించిన నష్టాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం అనివార్యమయింది. కొత్త ఉద్యోగాల సృష్టి జరగడమే లేదు. మన తయారీరంగంలో ఉద్యోగిత అంతకంతకూ తగ్గిపోతోంది. కార్మికుల వేతన భత్యాలను భారీగా తగ్గించారు. మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోయింది. కొత్త మదుపులు చేసేందుకు వ్యాపార సంస్థలు సుముఖంగా లేవు. మౌలిక సదుపయాల రంగంలో భారీ పెట్టుబడులతో శీఘ్ర ఆర్థికాభివృద్ధి, కొత్త ఉద్యోగాల సృష్టి చక్రీయ ప్రక్రియను పునః ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. అయితే హైవేలు, విమానాశ్రయాలు, సరుకుల రైలు మార్గాల నిర్మాణాన్ని చాలవరకు పెట్టుబడి -సాంద్ర యంత్రాలతో చేస్తున్నారు. నేలను యంత్రాలతో తవ్వుతున్నారు. సిమెంట్‌ను సిమెంట్ ఫ్యాక్టరీల నుంచి కొనుగోలు చేస్తారు. సున్నపు రాళ్ళ గనుల తవ్వకానికి సిమెంట్ ఫ్యాక్టరీలు యంత్రాలను ఉపయోగిస్తాయి. సిమెంట్‌ను భారీ ట్రక్కులలో హై వేల నిర్మాణ ప్రదేశాలకు రవాణా చేస్తారు. ఆటోమెటిక్ యంత్రాల ద్వారా సిమెంట్‌ను పరచడం ద్వారా హై వేల నిర్మాణం జరుగుతుంది. నా అంచనా ప్రకారం హై వేల నిర్మాణానికి ప్రభుత్వం చేస్తున్న వ్యయంలో కేవలం 15 శాతం మాత్రమే శ్రామికుల చేతుల్లోకి వెళుతోంది. మిగతా 85 శాతం బడా బాబుల చేతుల్లోనే ఉంటోంది. ఈ 85 శాతం డబ్బుకు ఆర్థిక వ్యవస్థ అట్టడుగు స్థాయి కార్యకలాపాలతో సంబంధముండదు. ఈ కారణంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు తగ్గిపోతోంది. మౌలిక సదుపాయాల రంగంలో పెడుతున్న పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు పెరుగుదలకు దోహదం చేసేవి కావు. ఒక మురికి వాడ మధ్యలో ఒక షాపింగ్ మాల్‌ను నిర్మించినంత మాత్రాన మురికివాడ వాసుల ఆదాయం పెరగదు కాక పెరగదు. మౌలిక సదుపాయాల రంగంలో ప్రభుత్వం ప్రస్తుతం భారీగా చేస్తోన్న మదుపులు ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు తోడ్పడేవి కావనేది స్పష్టం. ఇందుకు పైన ప్రస్తావించిన కారణంతో పాటు మరో కారణం కూడా ఉంది. ట్రక్‌లు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే పరిస్థితి ఉంటే హై వేల నిర్మాణం ప్రయోజనకరమవుతుంది. మరి గత ఆరు సంవత్సరాలుగా మన ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటు తగ్గిపోతోంది. కొత్తగా నిర్మిస్తోన్న మౌలిక సదుపాయాలకు డిమాండ్ అంతగా ఉండడం లేదు. ట్రక్కులు పెద్ద సంఖ్యలో హై వేలపై రాకపోకలు సాగించని పక్షంలో టోల్‌వే సంస్థలు తమ పెట్టుబడులను తిరిగి రాబట్టుకోలేవు. 2020%--%-21 ఆర్థిక సంవత్సరంలో టోల్ వసూళ్ళు 2019%--%-20లో కంటే ఎక్కువగా ఉన్నాయని ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. టోల్ ఫీ పరిధిలో లేని రోడ్లను టోల్ కిందకు తీసుకురావడం వల్లే ఆ వసూళ్ళు పెరిగాయన్నది స్పష్టం. ఈ పెట్టుబడులు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థకు విశేష లబ్ధి ని సమకూరుస్తాయనడంలో సందేహం లేదు. అయితే సుప్రసిద్ధ ఆర్థిక వేత్త జాన్ మే నార్డ్ కీన్స్ అన్నట్టు 'దీర్ఘకాలంలో మనమందరమూ చనిపోతాం 'కదా. దేశ ఆర్థిక వ్యవస్థలో తక్షణమే డిమాండ్‌ను ఇతోధికంగా పెంపొందించడమే నేటి అవసరం. ఇది ఎంత జరూరుగా జరిగితే అంత మంచిది. నిజానికి హై వేల నిర్మాణంలో ఉక్కు, సిమెంట్‌లకు డిమాండ్ అధికంగా ఉన్నప్పటికీ అది శీఘ్ర ఆర్థికాభివృద్ధి, కొత్త ఉద్యోగాల సృష్టి అనే చక్రాన్ని పునః ప్రారంభించదు. ఎందుకని? చాలా తక్కువ మంది కార్మికులు మాత్రమే ఉద్యోగాల్లో ఉన్నారుబీ కొత్త ఉద్యోగాల సృష్టి స్వల్పస్థాయిలో మాత్రమే ఉందిబీ పెట్టుబడులకు, ఆర్థిక వ్యవవ్థ అట్టడుగు స్థాయి కార్యకలాపాలకు సంబంధముండడం లేదు. మౌలిక సదుపాయాల రంగంలో భారీ పెట్టుబడులను నేను వ్యతిరేకించడం లేదు. ఆ రంగంలో భారీ మదుపులు అత్యవసరమే. ఆటోమెటిక్ యంత్రాల ద్వారా నిర్మిస్తున్న హై వేలలో నిర్దిష్ట పెట్టుబడులను మాత్రమే నేను వ్యతిరేకిస్తున్నాను. శ్రమ -సాంద్ర పద్ధతులతో చిన్న పట్టణాలు, పెద్ద గ్రామాలలో రహదారుల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున చేపట్ట వలసిన అవసరం విశేషంగా ఉంది. అంతేకాదు కార్మికులను పెద్ద సంఖ్యలో నియోగించుకునే చిన్న పరిశ్రమలకు అన్ని విధాల మద్దతు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చిన్న పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్త్రాలు, రబ్బర్ చెప్పులు మొదలైన సరుకులను మనం దిగుమతి చేసుకోనవసరం లేదు. అలాంటి సరుకుల దిగుమతులపై సుంకాలను భారీగా పెంచితీరాలి. ఇటువంటి చర్య మన చిన్న పరిశ్రమల మనుగడకు విశేషంగా దోహదం చేస్తుంది. అలాగే వస్త్రాలు, పాదరక్షలు మొదలైన వాటిని ఉత్పత్తి చేసే కార్పొరేట్ కంపెనీల నుంచి వస్తు సేవల పన్నును భారీ స్థాయిలో వసూలు చేయాలి. దీనివల్ల చిన్న పరిశ్రమలు తమ ఉత్పత్తులను మార్కెట్లో సులభంగా విక్రయించుకోగలుగుతాయి. ఇది, మార్కెట్‌లో ఈ సరుకుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఫలితంగా చిన్న పరిశ్రమలు అందుబాటులో ఉంచే సరుకులను కొనుగోలు చేయడం వినియోగదారులకు అనివార్యమవుతుంది. వినియోగదారులపై ఈ అదనపు భారాన్ని 'ఉద్యోగితా పన్ను'గా భావించవచ్చు. చిన్న పరిశ్రమలకు కల్పించే రక్షణ కొత్త ఉద్యోగాల సృష్టికి దారితీస్తుంది. ఉద్యోగాల పెరుగుదల మార్కెట్‌లో అధిక డిమాండ్‌ను సృష్టిస్తుంది. తీవ్ర అనారోగ్యం నుంచి బయటపడిన వ్యక్తిలో పనిచేయగలిగే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అతడికి టానిక్ (బలవర్ధక ఔషధం) ఇవ్వవలసివుంటుంది. అదే విధంగా నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను, లాక్‌డౌన్ సమస్యలతో కుదేలయిపోయిన చిన్న పరిశ్రమలకు రక్షణ కల్పించినప్పుడు మాత్రమే అవి పూర్తి స్థాయిలో కోలుకుని దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తాయి.

# రోడ్డు ప్రక్కన త్రవ్వి వదిలేసారు..!

క్యాతన్పల్లి, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:పురపాలక సంఘం పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపుల యూనియన్ బ్యాంక్ నుండి రామాలయం వెళ్ళు మార్గం గుండా రోడ్డు ప్రక్కన గుంతలు త్రవ్వి రోజులు గడుస్తున్నాయి. సదరు కాంట్రాక్టరు గుంతలు త్రవ్వినచోట పనులు ఆలస్యమైతే ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. పనులు పూర్తి చేయని అధికారులు కాంట్రాక్టర్ల పట్ల వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం ఏర్పడిన అనంతరం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్న ఆశాభావం ప్రజల్లో నెలకొంది. ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. సదరు కాంట్రాక్టరు స్తంభాలు ఏర్పాటు చేయడం కోసం రోడ్డు ప్రక్కన గుంతలు త్రవ్వడం, రేపటి ప్రభుత్వ నిధులకు నీళ్లు అర్పించినట్లేనా. రోడ్డు ప్రక్కనే స్తంబాలు ఏర్పాటు చేస్తే, రోడ్డు వెడల్పులో భాగంగా స్తంబాలు తొలగిస్తే ఆ భారం ఎవరిపైన. మార్గం గుండా వెళ్లే ప్రజలు గుంతలను చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురికావడం జరుగుతున్నట్లు వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గురైతే బాధితులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. పని జరుగుతున్న స్థలాలో కనీసం రక్షణ జాగ్రత్తలు పాటించడం లేదని పలువురు అభిప్రాయం చేస్తున్నారు. సింగరేణి 3.3 విద్యుత్ లైన్ క్రిందనే కొత్త లైన్ ఏర్పాటు చేయకపోవడం, రక్షణ సూత్రాలు పాటించడం లేదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభిప్రాయాలకు అధికారులు స్పందించి రోడ్డు ప్రక్కనే ఏర్పాటు చేస్తున్న స్తంబాలను కాస్త దూరంలో ఏర్పాటు చేస్తారా అనేది వేచిచూడాలి. ఏ ఈ అచ్యుత్ ని సంప్రదించగా పట్టణంలో 260 స్తంబాలు ఏర్పాటు చేయడంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. వీటి వ్యయం 1 కోటి 40 లక్షలు ఉంటుందని అన్నారు. రోడ్డు వెడల్పు విరల్ నగర్ నుండి రామాలయం వరకు, ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా నుండి ఏరియా ఆసుపత్రి వరకు ఉంటుందని అన్నారు.





## ఎర్రబెల్లి గూడెం లో సివిల్స్ రైట్స్ సమావేశం...

### హాజరైన తాసిల్దార్ రమేష్ కుమార్,ఎస్సై జితేందర్

నెల్లికుదురు మార్చి 30(ప్రజాపాలన)మండలంలోని ఎర్రబెల్లి గూడెం లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ అనంతుల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సివిల్స్ రైట్స్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఎస్ ఐ పి జితేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనంతుల రమేష్, కుమార్ ఎస్సై పి జితేందర్ లు మాట్లాడుతూ..ప్రతి పౌరునికిచట్ట పరిధిలో స్వేచ్ఛగా జీవించేహక్కు ఉంటుందన్నారు. మానవ హక్కులకు ఎవరు భంగంకలిగించకూడదని,ఎవరి పరిధిలో వారు చట్టాన్ని అతిక్రమించ కుండా ఉండాలన్నారు. అస్పృశ్యత అంటరానితనం లకు తావులేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మెర అశోక్ గౌడ్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు స్థానిక ఎంపీటీసీ బత్తిని అనిల్ గౌడ్ ఆర్ ఐ మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం



వలిగొండ,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి మంగళవారం వారికి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల నరేష్,కందుల శ్రీను,దంతూరి రవిశంకర్,బందారపు నవీన్,జహంగీర్,రమేష్, మల్లయ్య,రామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్క్ ధరించకుంటే చర్యలు తప్పవు




వలిగొండ,మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నివారణకు ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మాస్కులు ధరించకపోతే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై రాఘవేంద్రర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నివారణ చర్యలు మాస్కులు దరించాలని,సామాజిక దూరం పాటించాలని,శానిటైజర్ తప్పక ఉపయోగించాలని,కోవిడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలని,అనుమతి లేకుండా సభలు,సమావేశాలు నిర్వహించరాదని,గుంపులు గుంపులుగా గుమికూడరాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలు ఆదేశాలు ఉల్లంఘించినట్లైతే విపత్తు నిర్వహణ చట్టం కింద శిక్షలు తప్పవని ఆయన అన్నారు.

## పీర్జాదిగూడ నగర తైబజార్ ను 30 లక్షల 50వేలకు దక్కించుకున్న నక్క మధు గౌడ్

మేడిపల్లి, మార్చి30 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ నగర తైబజార్ ను 30 లక్షల 50వేలకు బహిరంగ వేలం పాటలో నక్క మధు గౌడ్ దక్కించుకున్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎం. శ్రీనివాస్ సమక్షంలో తైబజారు బహిరంగ వేలం పాటను నిర్వహించారు. తైబజార్ వేళము పాటలో కె.జలందర్ రెడ్డి రూ?? 27,00,000-00లునక్క మధు గౌడ్ రూ?? 30,50,000-00లు బొడిగే రాజ్ కుమార్ రూ?? 28,16,000-00లుపానుగంటి శ్రీకాంత్ రూ?? 30,30,000-00 పాల్గొన్నారు. పైన చూపిన వారిలో అత్యధిక వేళము పాట పాడిన నక్క మధు గౌడ్ రూ?? 30,50,000-00 అక్షరాల ముప్పై లక్షల యాభై వేల రూపాయలకు వేళము పాడుకొని తైబజారు ఫీజు వసూళ్లు హక్కును దక్కించుకొన్నారు.

## సిపిఎం జన చైతన్య పాదయాత్ర జయప్రదం చేయండి




వలిగొండ మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: 23న దమ్మన్నపేటలో ప్రారంభమైన సిపిఎం జనచైతన్య పాదయాత్ర ఏప్రిల్ రెండో తేదీన వలిగొండ మండలం సంఘం గ్రామంలో ప్రారంభమయ్యే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేముల మహేందర్ పిలుపునిచ్చారు. పాదయాత్ర జయప్రదం కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో త్రాగు ఉద్యోగ ఉపాధి కార్మిక సమస్యలు సేకరించి ప్రభుత్వంపై ఉద్యమించడానికి ప్రజల్ని చైతన్య వంతం చేయుడానికి ఉపయోగపడుతుందన్నారు. మండలంలో బునాదిగానే కాల్వ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని,ప్రభుత్వ హాస్పిటల్ 30 పడకల ఆస్పత్రి గా మార్చాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి మండలంలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే పాక యాదయ్య,యువ తెలంగాణ జిల్లా కన్వీనర్ చిలుకూరి సత్తిరెడ్డి,సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు శీలం స్వామి,బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాధారపు మల్లేశం,రైతు సంఘం నాయకులు సత్తిరెడ్డి, కెవిపిఎస్ నాయకులు దుబ్బ లింగం, నాయకులు యాదయ్య,ముత్యాలు,దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోవిడ్ -19 వ్యాక్సినేషన్



వలిగొండ, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి; మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వలిగొండ నందు డాక్టర్ సుమన్ కళ్యాణ్,డాక్టర్ సుమలత,డాక్టర్ కిరణ్, డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కోవిడ్ 19 వ్యాక్సినేషన్ ప్రతి సోమ, మంగళ,గురు,శుక్రవారం రోజులలో 45 సంవత్సరాలు నిండిన వయసు నుంచి వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుంది. కోవిడ్ 19 వ్యాక్సినేషన్ ప్రజలందరూ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈరోజు మాజీ ఎంపీపీ తుమ్మల నరసయ్య, మరియు వారి అన్నగారు తుమ్మల సుదర్శన్ 99 సంవత్సరముల వయస్సు గల వారు కోవిడ్ 19 వ్యాక్సిన్ తీసుకున్నవారు. ఈరోజు 55 మందికి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది. మరల రెండవ రోజు 28 రోజులకు వ్యాక్సినేషన్ తీసుకోవాలని, వ్యాక్సిన్ వేయించుకున్న వారు కూడా మాస్కు తప్పనిసరిగా ధరిస్తూ చేతులను సబ్బుతో శుభ్రం గా కడుగు కోవాలి,భౌతిక దూరం పాటించాలని సూచించారు. అలాగే జనం రద్దీగా ఉండే ప్రదేశానికి వెళ్లకుండా ఉండడమే మంచిదని,కరోనా జాగ్రత్తలు పాటిస్తూ కరోనాను జయించుటకు అందరూ ప్రభుత్వం సూచించిన టువంటి విధి విధానాలు తప్పకుండా పాటించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ ఆర్ఏపిఎంఓ, సూపర్వైజర్ సువర్ణ కుమారి,అనురాధ హెల్త్ అసిస్టెంట్,శ్రీలక్ష్మి,స్వరూప, ఫార్మసిస్ట్ శ్రీనివాస్,స్టాఫ్ నర్స్ లలిత,ల్యాబ్ టెక్నీషియన్ ప్రీతంబాబు,ఆశా కార్యకర్తలు గీత,సత్యవతి,అచ్చమ్మ , చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సాధారణ సమావేశం వాయిదా పడడానికి కారణం ఏంటి



వికారాబాద్ మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉండగా అది వాయిదా పడింది. ఉదయం ఎమ్మెల్యే ఇంట్లో కౌన్సిల్ సభ్యులు సమావేశం అయ్యారు. ఆ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల హాజరు కాలేదు. చైర్పర్సన్ నిర్వహించిన సాధారణ సమావేశానికి కౌన్సిలర్లు రాకపోవడం ప్రస్తుతం వికారాబాద్ లో సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్యే చైర్పర్సన్ మధ్య కోల్డ్ వార్ జరుగుతుందని బహిరంగంగానే చర్చ జరుగుతుంది. మున్సిపల్ కు వచ్చిన నిధుల విషయంలో అగ్గి రాజుకుందని కొందరు అంటుంటే లేఅవుట్ విషయంలో నిప్పు రాజుకున్నదని మరికొందరు పేర్కొంటున్నారు. సమావేశం హాలులో చైర్ పర్సన్ ఒక్కరే గంట పాటు కూర్చున్నా స్వపక్షాలతో పాటు విపక్ష సభ్యులు కూడా హాజరు కాకపోవడం పలు వివాదాలకు హేతువని గుసగుసలు వినిపిస్తున్నాయి. చైర్పర్సన్ చివరకు సమావేశాన్ని వాయిదా వేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోవడం కనిపించింది. ఈ విషయం ప్రస్తుతం రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి వరకు చేరినట్లు విశ్వసనీయ సమాచారం. అధికార పార్టీ కౌన్సిలర్లతో పాటు ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు కూడా సమావేశానికి హాజరు కాకపోవడంలో ఆంతర్యమేమిటో ఎవరికీ అంతుపట్టడం లేదు. ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడాలి కానీ ఇలా సమావేశాలను రద్దు చేసే వరకు వెళతారా ఇదేం రాజకీయం ప్రజల అవసరాలు ముఖ్యమా లేక వారి పదవులు ముఖ్యమా అని పలువురు వీరి తీరు పై విమర్శలు గుప్పిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



రాయికల్,మార్చ్ 30 (ప్రజాపాలన ప్రతినిధి ):రాయికల్ మండలం చెర్లకొండపుర్ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం ఈ రోజు రాత్రి 10 గంటలకి, డోలోత్సవం మార్చి 31,మరియు రథోత్సవం ఏప్రిల్ 1న అంగరంగవైభవంగా గ్రామ ప్రజల సహకారంతో జరుగనుంది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు మరియు చుట్టూపక్కల గ్రామాల భక్తులు విచ్చేస్తారని స్వామివారి ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఆలయ పూజారి దేవుని లక్ష్మినారాయణ, గ్రామా సర్పంచ్ ఆకుల లక్ష్మినారాయణ, మరియు వార్డ్ సభ్యులు తెలిపారు.

## ఎన్నికల అధికారి విదుల నుండి అడ్వకేట్ తొలగింపు

### అడ్వకేట్ అంకెమ్ శివకుమార్..



బెల్లంపల్లి మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:బెల్లంపల్లి సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ కు జరగాల్సిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా నియమించబడిన అడ్వొకేట్ గోలి శ్రీనివాస్ అధికార దుర్వినియోగానికి పాల్పడి, ఎన్నికలను సక్రమంగా నిర్వహించకుండా వైఫల్యం చెందినందుకు గాను అతనిని బార్ సభ్యులందరము కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి తొలగించడం జరిగిందని అడ్వొకేట్ అంకెమ్ శివకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. తొగింపునకు సంబంధించిన పత్రాలను బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ కు పంపించటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయం పై లాయర్ గోలి శ్రీనివాస్ స్పందించారు. తను హైదరాబాద్ లో ఉన్నానని బెల్లం పెల్లి వచ్చాక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ అభిప్రాయాలను, మరిన్ని వివరాలు మీడియా కు వివరాలు వివరించనున్నట్లు వాట్సాప్ ద్వారా సందేశం పంపించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు ఎం శ్రీనివాస్, ఎల్ రాము, సిహెచ్ మనోహర్, దాసర పు రాజు ,ఎం సంగీత ఎస్ వి ఎల్ నరసింహారావు, ఎస్ రాజేష్, డి సతీష్, పి సురేష్, ఎస్ సాయి, అనిల్ కుమార్ మరియు ఎస్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పై అనుచిత వాక్యాలు చేసిన బీబీ రాజ్ పల్లె మాజీ సర్పంచ్ పై గొల్లపల్లి ఠానాలో ఫిర్యాదు




గొల్లపల్లి, మార్చి 30 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లి మండలం బీబీ రాజ్ పల్లె మాజీ సర్పంచ్ దొనకొండ శేఖర్ సోషయాల్ మీడియా లో జర్నలిస్టుల అవమానకర అనుచిత వాక్యాలు చేస్తూ పోస్టుచేసి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను వారి మనోభావాలు గాయపరిచే వాక్యాలు చేసినందుకు పాత్రికేయులు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొల్లే రాజన్న అధ్యక్షత న సమావేశం నిర్వహించి చర్చించారు. అనంతరం సదరు వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారూ.

## మాస్కులు పంపిణీ చేసిన తాండూరు పోలీసులు

బెల్లంపల్లి మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రం ఐ బి చౌరస్తా జాతీయ రహదారిపై ఎస్ ఐ శేఖర్ ఆద్వర్యంలో మంగళవారం బాటసారులకు ఉచితంగా కరోన కట్టడికి మాస్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శేఖర్ మాట్లాడుతూ రామగుండం పోలీసు కమీషనర్ వి. సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టిన ట్లు ఎస్ ఐ శేఖర్ పేర్కొన్నారు. కరోన నియంత్రణ కు ప్రతీ ఒక్కరు మాస్క్ ధరించి సహకరించాలని , నిబంధనలు పాటించి కరోనను తరతిమికొట్టాలని అన్నారు. విలువైన ప్రాణం మాస్కు తో పదిలం, అ నే సరిక్రొత్త నినాదం తో ప్రచారం చేస్తూ అవగాహన కల్పించారు, కరోన కట్టడికి పోలీసుల తరపున గ్రామాల్లో కూడా మాస్కులు పంపిణి చేస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు,ఐన మాస్క్ లేకుండ బహిరంగ ప్రదేశాల్లో తిరిగితే జరిమాన విధిస్తామని ఎస్ ఐ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్ ఐ మహేశ్, సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.



# బుగ్గ రామలింగేశ్వర గుండములో పడి యువకుడు మృతి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 ( ప్రజా పాలన ) : బుగ్గ రామలింగేశ్వర ఆలయం గుండంలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన కె మహేష్ ( 22 ) జిల్లా కేంద్రంలోని ఉష కూల్డ్రింక్స్ డీలర్ వద్ద రోజువారీ కూలీగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం స్నేహితులతో కలిసి హెూలీ పండుగలో సంతోషంగా గడిపాడు. పండుగ ముగిసిన తర్వాత జిల్లా కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర ఆలయం వద్ద ఉన్న పుష్కరిణిలో స్నానం చేసేందుకు స్నేహితులతో కలిసి వెళ్లాడు. స్నేహితులందరూ పుష్కరిణిలో ఈత కొడుతున్న దృశ్యాన్ని చూసి తాను కూడా ఈత కొట్టాలను కొని పుష్కరిణిలోకి దూకాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. అక్కడే ఉన్న స్నేహితులందరూ మహేష్ కోసం గాలించగా ఎంతకూ అతని జాడ కనిపించలేదు. మహేష్ నీటిగుండం లో పడి చనిపోయినట్లు స్నేహితులు ఎవరికీ సమాచారం ఇవ్వలేదు. మహేష్ కుటుంబీకులు రాత్రి సమయం వరకు వేచి చూసిన కుమారుని జాడ తెలియలేదు. మళ్లీ మంగళవారం ఉదయం కొడుకు మహేష్ కోసం గాలిస్తుండగా బుగ్గ రామలింగేశ్వర ఆలయం గుండం వద్ద మహేష్ ఒంటిపై ఉన్న దుస్తులు కనిపించాయి. గుండం దగ్గర దుస్తులు కనిపించడంతో అనుమానాన్ని నివృత్తి చేసుకొనుటకు గుండంలో గాలించగా మహేష్ శవం లభించింది. వెంటనే స్పందించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సత్యనారాయణ శిక్షణ ఎస్ఐలు ఇద్దరు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి గుండంలో నుంచి శవాన్ని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.



## 45 సం.పై వారికి కరోనావ్యాక్సినేషన్ ప్రారంభం



నెల్లికుదురు మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 45 సంవత్సరాలు పైబడిన వారందరికీ కరోనా టీకాలు ఇచ్చే కార్యక్రమం మండల వైద్యాధికారివేదకిరణ్ ప్రారంభించగా ఎంపీపీఎర్రబెల్లి మాధవి నవీన్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీపీదంపతులు ఎర్రబెల్లి మాధవి,నవీన్ రావులు టీకాలు వేయించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కరోనా బారినుంచి తప్పించుకోవడానికి వ్యాక్సినేషన్ చేయించుకోవడమే శ్రీరామరక్ష అన్నారు.డాక్టర్ వేద కిరణ్ మాట్లాడుతూ..45సంవత్సరాలు పైపడినవారందరూపీహెచ్సీకి వచ్చి టీకాలుతీసుకోవచ్చన్నారు.మొదటి డోసు టీకా తీసుకున్న తర్వాత29 రోజులకు రెండవ డోసు తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి సూపర్వైజర్లు ఏ .సక్రి,సిహెచ్ మంగమ్మ,జి రవి ఏఎన్ఎంలు డి రోజ,కె రోజా రమణి వైద్య సిబ్బంది ఆశాలుతదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:జగిత్యాల పట్టణంలోని 5,21,22, 37 వ వార్డుల్లో సుమారు 24 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం కోసం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ శ్రావణి కమిషనర్ మారుతి ప్రసాద్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్లు అల్లే గంగసాగర్ గుగ్గిల హరీష్ పులి రమ గట్టు సతీశ్ గిరి డిఈ లచ్చిరెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...



జగిత్యాల, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: జగిత్యాల పట్టణానికి చెందిన 18 మంది లబ్ధిదారులకు మంజూరైన 5,70,000 ఐదు లక్షల డెబ్బై వేల రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అందుబాటులో లేకుండ ప్రైవేట్ ఆసుపత్రులలో ఖరీదైన వైద్యం చేయించుకుని ఆర్థికంగా నష్టపోయి సీఎం సహాయనిదికి దరకాస్తూ చేసుకోగా మంజూరైన చెక్కులను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కూడ మెరుగైన వైద్యం అందిస్తున్నామని వైద్యుల సంఖ్య కూడ పెంచామని త్వరలోనే పడకల సంఖ్య మరియు మాతా శిశు ఆసుపత్రిని కూడ ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గట్టు సతీష్ వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ గంగాసాగర్ మల్లేశం ఆనంద్ రావు ఏఎంసి డైరెక్టర్ బండారి విజయ్ కో-ఆప్షన్ రియాజ్ మామా కత్రోజ్ గిరి కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయటమే కేసీఆర్ లక్ష్యం:ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:దేశవ్యాప్తగా రైతులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు శ్రేయస్సు కోసం తీసుకున్న నిర్ణయాలకు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల ఏర్పాటును స్వాగతిస్తూ రైతు బంధు నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు కోసం 6 వేల సెంటర్లను ధాన్యం సేకరించటానికి 20 వేల కోట్లు నగదు నమీకరణకు అదేశాలివ్వడం ద్వార ముఖ్యమంత్రి గారికి రైతులపట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని తెలంగాణలో నడుస్తున్నది రైతు రాజ్యమని అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కోటి ఎకరాల మాగాణి చేస్తానని సీఎం అన్నారని గుర్తు చేశారు. సాగులో తెలంగాణ దేశానికి ఆదర్శమని దేశంలో వరి ఎగుమతుల్లో 2వ స్థానంలో ఉన్నదని 55 లక్షల ఎకరాలలో వరి పంట వేశారని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పడమర నుండి తూర్పుకి నీటిని ఎత్తిపోసిన ఘనత సీఎం గారిదని అన్నారు. కొంత మంది రైతుల ముసుగులో ప్రతిపక్ష పార్టీల ప్రోద్భలంతో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు మేడిపల్లి మనోహర్ రెడ్డి సంగెపు మహేష్ ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు రైతుబంధు కన్వీనర్లు రవీందర్ రెడ్డి జుంబర్తి శంకర్ దామోదర్ రావు ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి సురేందర్ చెరుకు జాన్ రాజిరెడ్డి గంగమల్లు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |


## రైతు బంధు కౌలు రైతుకే ఇవ్వాలి

### మాజీమంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి



బెల్లంపల్లి మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:రైతు బంధు పథకం ద్వారా ఇచ్చే పెట్టుబడి సహాయం కౌలు రైతు కే ఇవ్వాలని మాజీమంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. సోమవారం కాశిపేట మండలం మల్కేపల్లి లో ఇటీవల సామూహిక ఆత్మ హత్యకు పాల్పడిన జంజీరాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చినాక కౌలు రైతు పరిస్తితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చినాక వందలాది రైతులు, కౌలు రైతులు, చనిపోయారని. ఆ పాపం కె సి ఆర్ తగులుతుందని ఆరోపించారు. భూస్వాములకు వందలాది, వేలాది ఎకరాలు ఉన్నవారికి కాదని భూముల్లో ఎవరైతే పంట పండిస్తారో వారికే రైతు బందు ఇవ్వాలని అప్పుడే కాస్త ఐన రైతుల ఆత్మ హత్యలు తగ్గుతాయని అన్నారు. రానున్నా రోజుల్లో కాంగ్రెసు ప్రభుత్వం అధికారం లోకి వస్తే రైతులకే పెద్దపీట వేస్తామని,ఇకనుండి బెల్లంపల్లి లోనే వుంటూ తెరాస ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా నని అన్నారు. ప్రజలకు అవసరమైన పనులు చేస్తూ బెల్లంపల్లి నియోజకవర్గ అ భివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఆయన వెంట మాజీ జడ్ పి టి సి, కారుకూరి రామచందర్, జిల్లా కార్యదర్శి రత్నం ప్రదీప్,రామగిరి శ్రీనివాస్, దాసరి ప్రతాప్, హరీశ్, అ ప్పని ప్రభాకర్,పుత్తూరి సత్తయ్య,శేకేర్ రావు,మహంకాళి,దుగుట భరత్, గౌనె రాజన్న,మహేష్, ఆనందు,జీ. ప్రదీప్,తదితరులు పాల్గొన్నారు.

## వేటగాళ్లను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

తాండూర్ మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి: అడవులలో సంచరిస్తున్న పదిమంది వేటగాళ్ల ను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు టాస్క్ ఫోర్స్ పోలీసులు వారి దగ్గర నాలుగు తుపాకులు ఐదు ద్విచక్ర వాహనాలు చరవాణి వస్తువులు లభించినట్లు తాండూర్ సీఐ జలంధర్ తెలిపారు అడవి పందుల కోసం అడవులలో బృందం పల్లి అడవులలో పదిమంది వేటగాళ్ల ను తాండూర్ నుంచి మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం సాయంత్రం హాజరుపరిచారు వారిని వారిని కోర్టు మెజిస్ట్రేట్ రిమాండ్కు ఆదేశించిన ట్లు పోలీసులు తెలిపారు పరిగి పంపిస్తున్నట్లు పోలీసులు తెలిపారు పరిగి సబ్ జైలుకు రిమాండ్కు పంపిస్తున్నట్టు పోలీసులు తెలిపారు

## ఘనంగా హెూళీ వేడుకలు

తాండూర్ మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:తాండూర్ నియోజకవర్గంలో హెూలీ పండుగను బాల బాలికలు జరుపుకున్నారు కరుణ వ్యాధి వ్యాపిస్తుంది ప్రబలుతున్న అందున కారణంగా హెూలీ పండుగను వైభవంగా జరగలేదు వైన్స్ లో మందు బాబులకు మద్యం దొరకలేదు నియోజకవర్గంలోని యాలాల బషీరాబాద్ తాండూరు లో హెూలీ పండుగ వైభవంగా జరగలేదు కరోనా వ్యాధి సోకకుండా ప్రజలు జాగ్రత్తపడ్డారు

## రేమిడిచర్ల మైనర్ బాలిక కిడ్నాపింగ్ కేసు సుఖాంతం



మధిర, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:కేసును ఛేదించడంలో ఉన్నతాధికారుల సూచనలతో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న ఎర్రుపాలెం ఎస్ఐ ఎస్సై ఉదయ్ కిరణ్నిందితుని తో పాటు బాలిక ఆచూకీ కనుగొన్న ఎర్రుపాలెం ఎస్సై ఉదయ్ కిరణ్ఉత్తరప్రదేశ్లో తలదాచుకున్న ఇరువురుమైనర్ బాలికకు మాయమాటలు చెప్పి తన వెంట తీసుకెళ్లిన క్షుద్ర పూజల పూజారి సూర్య ప్రకాష్ శర్మవంద రోజుల తర్వాత ఫలించిన పోలీసుల శ్రమలి- నిందితుడు, మైనర్ బాలికను త్వరలోనే మీడియా ముందుకు: మధిర సిఐ ఓ. మురళిఎస్సై ఉదయ్ కిరణ్ ను అభినందించిన పోలీసు ఉన్నతాధికారులు

## దానవాయిగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన బెల్లం వేణు



పాలేరు మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం రూరల్ మండలం దానవాయిగూడెం లో ఈ మధ్యకాలంలో మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన రూరల్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ రూరల్ జడ్పిటిసి సభ్యులు వరప్రసాద్, పలు కుటుంబాలను పరామర్శించి చనిపోయిన పలు కుటుంబాలకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి గారు ఒక్కో కుటుంబానికి పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. దానవాయిగూడెంలో మరణించిన జీడి. బిక్షం, చల్లా. వేంకటపతి, కొండ. వెంకటప్పయ్య, అక్కిపాల్లి, మహేశ్ కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ పార్టీ. అధ్యక్షులు దామల. రవి, కార్యదర్శి గంగిసర్వా కొండలు, నల్లూరి మధు బాబు , నరేష్ , పాసిని . కృష్ణ గౌడ్ , బట్టపోతుల సతీష్, కోల. సత్యనారాయణ, ఎస్ కె భాష, ముల్క బాబ్జీ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దాచారం గ్రామంలో అధికారులు లేని పౌర హక్కుల దినోత్సవం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 ( ప్రజా పాలన ) : గ్రామంలోని ప్రజలందరూ కలిసి మెలిసి అన్నదమ్ముల్లా ఒకరికొకరు సహకారం అందిస్తూ జీవించాలని ఆర్ఐ వదిత్య మోహన్ హితవు పలికారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ద్యాచారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ ఎల్లన్నోళ్ల ఆంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. పౌర హక్కుల దినోత్సవానికి ముఖ్య శాఖలు పోలీస్, దేవాదాయ, మండల పరిషత్ అధికారులు గైర్హాజరయ్యారు. తూ తూ మంత్రంగా నామ్ కే వాస్తే పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో గ్రామ ప్రజలు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. గ్రామ ప్రజల ఆవేదనను వినే అధికారులే డుమ్మాకొట్టడం వలన అరణ్యరోదనగా మారింది. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి పుష్ప, హాస్టల్ వార్డెన్ ప్రవీణ్ రెడ్డి, విఆర్ఏ గోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వామ్మో... సూరీడు... సుర్రుమంటున్నాడు



హైదరాబాద్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:భానుడి ప్రతాపానికి జనం బెంబేలెత్తుతున్నారు. వడగాల్పుల దెబ్బకు విల్లవిల్లాడతున్నారు. సూరీడు సుర్రుమంటున్నాడు. దీంతో చాలా ప్రాంతాల్లో రహదారులు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఠారెత్తిస్తున్న ఎండలను తట్టుకోవడం కష్టంగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండలను తట్టుకోలేక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎక్కడ నీడ దొరికితే అక్కడ సేదతీరుతున్నారు. బైక్‌పై వెళ్తున్న వారు కొద్దిసేపు చెట్ల నీడన సేదతీరుతూ.. గమ్యస్థానానికి చేరుకునే ప్రయత్నం చేస్తున్నారు.వేసవి తాపం నుంచి బయపడేందుకు కొబ్బరి బొండాలు, చెరుకురసం, పండ్ల రసాలను ఆశ్రయిస్తున్నారు. ఎండలకు గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. దీంతో ఆ ప్రభావం శరీరంపై పడి, దాహార్తితో పరితపించిపోతున్నారు. ఉక్కబోత పెరగడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చి చివరి వారంలోనే ఇంతటి ఎండలు ఉంటే.. ముమ్మందు ఎలా మంట పుట్టిస్తాయోనని భయాందోళనకు గురుతున్నారు. ఇంతటి ఎండల్లో వృద్ధులు, పిల్లలు బయటకు వెళ్లకుండా ఉండటమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అత్యసరంగా వెళ్లాల్సి వస్తే ఎండ నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు వేసవి తీవ్రత పెరుగుతోంది. భానుడు భగ్గుమంటున్నాడు. ఉదయం 9 గంటల నుంచే ప్రతాపం చూపిస్తున్నాడు. మధ్యాహ్నం నుంచి ఎండలు తీవ్రం దాల్చుతున్నాయి. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వడగాల్పులు దఢపుట్టిస్తున్నాయి. ఆ సమయంలో ఎండలు మంటపుట్టిస్తున్నాయి. మార్చి చివరి వారంలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు పలుచోట్ల 41 డిగ్రీలు దాటాయి. 2021, మార్చి 27వ తేదీ శనివారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్, మంచిర్యాల జిల్లా భీమినిలో అత్యధికంగా 41.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.అలాగే జగిత్యాల జిల్లా కోరుట్లలో 41.3 డిగ్రీలు, పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో 40.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో 40.5 డిగ్రీలు, ములుగు జిల్లా తాడ్వాయిలో 40.4, వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండ, ఆదిలాబాద్ పట్టణంలో 40.3 చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. జీహెచ్‌ఎంసీలో 39 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డవగా, అత్యధికంగా నారాయణగూడలో 39.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్‌లో ఈ స్థాయి గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవడం ఈ సీజన్‌లో ఇదే తొలిసారి. గత వేసవిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలను తాకింది. ఈ సీజన్‌లోనూ ఇంచుమించు గత ఏడాదిలాగే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. 2021, మార్చి 28వ తేదీ ఆదివారం, 29వ తేదీ సోమవారం 40 డిగ్రీలు దాటింది. మిగతా జిల్లాల్లోనూ గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో రెండు డిగ్రీల మేర పెరుగుదల నమోదయ్యే అవకాశం ఉంది

# పొలంలో కోవిడ్ యువతి...

**కరోనా సోకిందని పొలంలోనే ఐసోలేషన్... గ్రామస్థుల తీర్మానం..**



ఆదిలాబాద్ మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా సోకిందని ఓ యువతిని గ్రామస్థుల తీర్మానం మేరకు ఊరు అవతల పొలం లో షెడ్ వేసి ఐసోలేషన్ ఏర్పాటు చేసిన ఆదిలాబాద్ జిల్లా లో చోటుచేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం తేజాపూర్ పంచాయతీ పరిధిలోని సాలేగూడకు చెందిన మడావి సోన్దేవి గురుకులంలో ఇంటర్ చదువుతూ ఇటీవల కొవిడ్ బారిన పడింది. దీంతో గ్రామానికి వచ్చిన ఆమెను గ్రామస్థులు ఊళ్లోకి రానివ్వలేదు. గత్యంతరం లేక ఊరి చివరన గల తమ పొలంలోనే ఆమె కుటుంబ సభ్యులు ఐసొలేషన్ ఏర్పాటు చేశారు గ్రామంలోకి బాలికను అనుమతించాలని స్థానిక అధికారులు చెప్పిన గ్రామ పెద్దలు ఒప్పుకోలేదు...కోవిడ్ సోకిన యువతి గ్రామం లోకి వస్తే ఇతరులకు సోకే ప్రమాదం ఉంటుందని అందుకే క్వారంటైన్ రోజులు పూర్తి అయిన తర్వాత గ్రామంలోకి అడుగు పెట్టనిస్తామని గ్రామస్థులు తెలిపారు.

# సబ్సిడీ గ్యాస్ అక్రమ దందా..!



ఖమ్మం, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:పేదలకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే 'డొమెస్టిక్' సిలిండర్లను యథేచ్ఛగా కొందరు వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నారు. దీనిని ఓ దందాగా మార్చేసి దండుకుంటున్నారు. పేదల సిలిండర్ల మార్పిడి తంతును నిర్వహిస్తున్నారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల్లో ఒక్కో సిలిండర్‌పై అదనంగా వసూలు చేస్తూ.. సబ్సిడీ గ్యాస్‌ను పక్కదారి పట్టిస్తూ అక్రమ దందా సాగిస్తున్నాయి. దమ్ముంటే కాసుకోండి.. పట్టుకోండి అన్నట్లు అధికారులకు సవాల్ విసురుతున్నట్లుగా మారుతోంది ఈ గ్యాస్ దందా పరిస్థితి. జిల్లాలో 'డొమెస్టిక్' గ్యాస్ సిలిండర్ల దందా 'కమర్షియల్'గా సాగుతోంది. ఈ వ్యాపారం ప్రధానంగా మండల కేంద్రాల్లో జోరుగా నడుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లలో ఇంటి సిలిండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతోపాటు కొందరు ఏజెన్సీదారులకు తెరచాటున ఇదొక వ్యాపారంగా మారింది. అధికంగా సిలిండర్లు వినియోగించే ప్రధాన పట్టణాల్లో తనిఖీల ఊసే లేదు. అయితే హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఇతర వ్యాపారాలకు కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వినియోగించాలని ప్రభుత్వ నిబంధనలులున్నప్పటికీ చాలా ప్రాంతాల్లో పాటించట్లేదు. 19 కిలోలు గల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,600. అదే గృహావసరాలకు వినియోగించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 14.6 కిలోలు ఉండి.. దాని విలువ రూ.900వరకు ఉంటుంది. ఈ లెక్కన కమర్షియల్ సిలిండర్‌కు వెచ్చించే డబ్బులతో రెండు డొమెస్టిక్ సిలిండర్లు కొనుగోలు చేయొచ్చు. పైగా గ్యాస్ కూడా ఎక్కువ వస్తుంది. దీంతో అనేక హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు డొమెస్టిక్ గ్యాస్‌ను వినియోగించడానికి మచ్చిక చేసుకుని డొమెస్టిక్ సిలిండర్లను సబ్సిడీ లేకుండా కొనుగోలు చేస్తున్నారు. ఇటు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు కూడా ఒక్కో సిలిండర్‌పై రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తూ.. దందాను జోరుగా నడిపిస్తున్నారు. జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సింగిల్ కనెక్షన్ 2.80 లక్షలు, డబుల్ కనెక్షన్ 1.75 లక్షలు, దీపం కనెక్షన్లు 1.10 లక్షలు, సీఎస్ఆర్ కనెక్షన్లు 1.75 లక్షలు ఉన్నాయి. సిలిండర్లను సరఫరా చేయడానికి ఇండియన్, హెచ్‌పీ, భారత్ గ్యాస్ కంపెనీలు కలిపి గ్యాస్ ఏజెన్సీలు 350 ఉన్నాయి. కమర్షియల్ సిలిండర్లు మాత్రం 3వేల వరకు మాత్రమే ఉన్నాయి. పట్టణాల్లో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లు ఇతర వ్యాపారాలు వేలల్లో ఉన్నాయి. గ్యాస్ సిలిండర్ల వినియోగం అధికం. హోటల్‌ను బట్టి కొన్నింటికి వారంలో ఒకటి నుంచి రెండు సిలిండర్లు పడతాయి. మరికొన్నింట్లో నెలకు ఐదు వరకు వినియోగిస్తున్నారు. ఒక కమర్షియల్ సిలిండర్‌పై వెళ్లదీయడం సాధ్యం కాని పని. గ్యాస్ వినియోగం ఎక్కువగా ఉండడంతో కమర్షియల్ సిలిండర్లు కాకుండా కాకుండా డొమెస్టిస్ సిలిండర్లను దొంగచాటున వినియోగి స్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు కూడా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్లపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేయట్లేదని, సబ్సిడీ గ్యాస్‌ను పక్కదారి పట్టిస్తున్న కొన్ని గ్యాస్ ఏజెన్సీల బాధ్యులపై చర్యలు తీసుకోవట్లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆధార్ ఉంటేనే గ్రామంలోకి ఎంట్రీ..!




నిజామాబాద్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:మన దేశంలో ఊరికో ఆచారం.. పల్లెకో కట్టుబాటు ఉంటుంది. ఇవి అనాగరికంగా ఉంటే ఆయా గ్రామాలలో ప్రజలకు ఇబ్బంది కాగా.. నాగరికంగా ఉంటే మాత్రం ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. మన దేశంలో సాధారణంగా ఎక్కడికైనా వెళ్లాలంటే అందరికీ హక్కు ఉంటుంది. ప్రత్యేక కారణాలు ఏమైనా ఉంటే తప్ప ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. ఇక పరాయి దేశానికి వెళ్లాలంటే మాత్రం పాస్ పోర్ట్ కావాల్సి ఉంటుంది. అయితే.. ఏకంగా ఒక గ్రామంలో బయటి వారు ఎంటర్ అవ్వాలంటే మాత్రం ముందుగా ఆధార్ కార్డు చూపించి వెళ్లాల్సి ఉంది. అది కూడా ఎక్కడో కాదు మన తెలుగు రాష్ట్రాలలో ఒక్కటైన తెలంగాణలోనే. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం పెద్ద పొతంగల్ గ్రామంలో గత పదేళ్లుగా ఈ ఆధార్ ఎంట్రీ కట్టుబాటులో అమల్లో ఉంది.అసలు ఈ ఆధార్ ఎంట్రీ కట్టుబాటు ఏంటి అంటే కాస్త ఫ్లాష్ బ్యాక్ కు వెళ్లాల్సిందే. ఈ పొతంగల్ గ్రామంలో మొత్తం 2,500 జనాభా ఉండగా ప్రజలలో ఎక్కువ భాగం వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. అయితే, పదేళ్ల క్రితం ఒళ్లంతా వీభూతితో కాషాయం బట్టలు వేసుకుని ఓ వ్యక్తి ఈ గ్రామంలోకి వచ్చాడు. వ్యవసాయ ఆధార గ్రామం కావడంతో మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి, పొలం పనులకు వెళ్లారు. అదే అదనుగా గ్రామంలోకి వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒంటరిగా ఉన్న వారిని గమనించి మాటలతో ఓ వ్యక్తిని బుట్టలో వేసుకున్నాడు. బంగారాన్ని పూజ చేసి రెట్టింపు చేస్తానని నమ్మించి అందిన కాడికి దోచుకెళ్ళాడు. మోసపోయిన వ్యక్తి స్పృహలోకి వచ్చేసరికి ఆ దొంగబాబా ఇల్లంతా గుల్ల చేశాడు. ఆ మోసగాడి కోసం ఊరు ఊరంతా గాలించినా ఎక్కడా ఆచూకీ కనిపించలేదు. దీంతో గ్రామంలోని ప్రజలంతా కలిసి చర్చించి నిర్ణయించుకొని ఇకపై తమ గ్రామంలోకి ఎవరైనా వ్యక్తులు రావాలంటే.. ఏదైనా గుర్తింపు కార్డు చూపించి రావాల్సిందేనని నిబంధన విధించారు. తదనంతరం ఏదో ఒక గుర్తింపు కార్డు కంటే ఆధార్ కార్డు బెటర్ అనే చివరికి ఆధార్ ఎంట్రీగా మారిపోయింది.

లింగం పేటలోనూ... సేమ్ సీన్

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పెద్ద పొతంగల్ గ్రామం. చిన్న గ్రామమైనా.. గ్రామస్తుల ఆలోచన సరికొత్తగా ఆకర్షిస్తోంది. గ్రామంలోకి కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు అడుగుపెట్టకుండా కొత్త తరహా విధానాన్ని అమలు చేస్తున్నారు వారంతా. గ్రామంలోకి అడుగు పెట్టగానే ఒరిజినల్ ఆధార్ కార్డు చూపించి గ్రామ పంచాయతీలో రిపోర్ట్ చేయాలి.పంచాయతీ సిబ్బంది వివరాలు సేకరించి కార్డును తిరిగి వెళ్లే సమయంలో అప్పగిస్తారు. ఊళ్లోకి వచ్చే కొత్త వ్యక్తులు, సంతలో వివిధ రకాల వస్తువులు అమ్మకానికి తెచ్చే వ్యక్తులు, కూలీ పనులకు వచ్చే వాళ్లు, ఇలా ఏ స్థాయిలో ఉన్నా.. ఆధార్ చూపిస్తేనే గ్రామంలోకి ఎంట్రీ. కాదు కూడదు అంటే.. ఊరి పొలిమేరలోనే నిలిపేస్తారు. మొండికేస్తే ఊరంతా ఏకమై.. తరిమికొడతారు.కొద్ది నెలలుగా ఈ కొత్త సిస్టం అమలు చేస్తున్నారు పెద్ద పొతంగల్ గ్రామస్థులు. ఈ కండీషన్ పెట్టడానికి.. గతంలో జరిగిన దొంగ బాబాల మోసాలు, దొంగతనాలే కారణమట.కొద్ది నెలల క్రితం దొంగ బాబాలు గ్రామంలో మహిళలను టార్గెట్ చేసి.. పూజల పేరుతో మోసాలకు పాల్పడ్డారు. చాలామంది ఇళ్లలో బంగారాన్ని ఊడ్చుకెళ్లారు. దీంతో గ్రామస్తులు.. కొత్త వ్యక్తులు ఎవరు వచ్చినా ఆధార్ కార్డు గ్రామ పంచాయతీలో సమర్పించాలని రూల్ పెట్టారు. ఊళ్లో చుట్టాలింటికి వచ్చినా ఆధార్ కార్డు తప్పనిసరిగా ఇవ్వాల్సిందే అంటున్నారు.ఇలా కండీషన్స్ అమలు చేస్తున్నప్పటి నుంచి మోసాలు, దొంగతనాలు తగ్గాయంటున్నారు పొతంగల్ గ్రామస్తులు. పండ్లు, కూరగాయలు అమ్మాలని ఊరికి వచ్చినా కార్డును పంచాయతీలో అప్పగించాల్సిందేనని చెబుతున్నారు.వస్తువులు అమ్మి తిరిగి వెళ్లే సమయంలో కార్డులు తిరిగి ఇచ్చేస్తామని.. గుర్తింపు కార్డు సిస్టం వల్ల.. మోసాలు, దొంగతనాలను అరికట్టగలిగామంటున్నారు పెద్ద పొతంగల్ గ్రామ పెద్దలు. ఈ కండిషన్ వల్ల అపరిచితులు, మోసగాళ్లు తమ ఊరివైపు కన్నెత్తి చూడటం లేదని చెబుతున్నారు.

# నామినేషన్లు పూర్తి... గెలుపే తరువాయి



నల్గొండ, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:నాగార్జున సాగర్‌లో బైపోల్ హీట్ పీక్ స్టేజ్ చేరుతోంది. గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోండగా.. టీఆర్ఎస్, బీజేపీలు మాత్రం అభ్యర్థులను ఎంపిక చేసేశాయి దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య కుమారుడు భగత్ పేరును గులాబీ బాస్ ఖరారు చేశారు. ఆయనకు బీ ఫాం అందచేయనున్నారు. మంగళవారం ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే..బీజేపీ నివేదితా రెడ్డి పేరు ఖరారు చేసింది. కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి బరిలో దిగిన సంగతి తెలిసిందే.. ఇక ఉపఎన్నిక ప్రచారానికి 30 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను బీజేపీ ప్రకటించింది. బండి సంజయ్, డీకే అరుణ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, అర్వింద్, రాజాసింగ్, రఘునందన్‌రావు, రాంచందర్‌రావు, జితేందర్‌రెడ్డి, మోహన్‌రావు, వివేక్, విజయశాంతి స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరించనున్నారు. ఇక సాగర్‌లో విక్టరీ కొట్టేందుకు గులాబీ దళపతి కేసీఆర్ గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. టికెట్ రేస్‌లో ఉన్న నేతలతో కేసీఆర్ ఫోన్‌లో మాట్లాడి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారని తెలుస్తోంది. ప్రముఖంగా వినిపిస్తోంది. తాజాగా..నోముల భగత్ ను అభ్యర్థిగా ప్రకటించడంతో ప్రచారానికి మంత్రులు వెళ్లనున్నారు. ఏప్రిల్ మొదటివారం నుంచి తొమ్మిదిమంది మంత్రులు, రెండో వారంలో మంత్రి కేటీఆర్ విస్తృతంగా ప్రచారం చేయనున్నారని తెలుస్తోంది.మరోవైపు దివంగత నేత నోముల నర్సింహయ్య సతీమణి.. లక్ష్మి కన్నీటి పర్యంతమయ్యారు. హాలియాలో మహిళల సమావేశానికి హాజరైన ఆమె.. భర్తను తలుచుకొని విలపించారు. నర్సింహయ్యకు మహిళలంటే ఎంతో గౌరవమని.. మీ అందరినీ చూస్తుంటే ఆయన మనల్ని విడిచి పోలేదు అనిపిస్తోందంటూ వేదిక మీదనే ఏడ్చేశారు. ఉపఎన్నికలో టీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

# నివురుగప్పిన నిప్పులాగా నల్లమల



మహబూబ్ నగర్, మార్చి 30, ప్రజాపాలన ప్రతినిధి:నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజన మహిళలపై ఫారెస్ట్ అధికారుల దాడి అంశం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. అటవీ ఉత్పత్తులు సేకరణకు వెళ్లిన గిరిజన మహిళలపై అటవీ అధికారులు విచక్షణా రహితంగా దాడి చేశారని ఆరోపిస్తూ? తండాలకు చెందిన గిరిజనులు? అధికారులపై దాడి చేశారు. ఫారెస్ట్ చెక్ పోస్టును ధ్వంసం చేశారు. తమ వారిపై దాడి చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ? హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై ధర్నా నిర్వహించారు. దీనితో దాదాపు 4 గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది.అచ్చంపేట మండలం పలుగుతండాకు చెందిన గిరిజనులు అమ్రాబాద్ మండలం అడవిలో వెళ్లారు. ఆ సమయంలో అటవీశాఖ ఫైర్ సిబ్బంది వారిపై దాడి చేశారు. దీంతో నల్లమల ఒకసారిగా ఉద్రిక్తంగా మారింది. దీంతో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న నల్లమలలో ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు వర్సెస్ గిరిజనులుగా మారింది. ఈ వివాదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.నల్లమలలో వరుస అగ్ని ప్రమాదాలతో అలర్ట్ అయిన ఫారెస్ట్ అధికారులు అడవిలోకి ఎవరికి అనుమతి లేదంటూ గిరిజనులను అడ్డుకుంటున్నారు. దీంతో జీవనోపాధి కోల్పోతున్న గిరిజనులు? ఫారెస్ట్ అధికారుల తీరును వ్యతిరేకిస్తున్నారు. దీంతో వివాదం మొదలైంది. ఇదే సమయంలో ఫారెస్ట్ అధికారులు గిరిజన మహిళపై దాడి చేయడంతో ఒకసారిగా పరిస్థితి అదుపు తప్పింది. అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ బేస్ క్యాంపు వద్ద బాధితులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. గిరిజనులపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు డిమాండ్ చేశారు.అటు గిరిజనులపై ఎలాంటి దాడి చేయలేదని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. డ్యూటీలో వున్న సిబ్బందిని చూసి పారిపోతున్న సమయంలో కిందపడి గిరిజనులకు గాయాలయ్యాయన్నారు. ఆ తర్వాత వారే ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేశారని అధికారులు ఆరోపిస్తున్నారు. డ్యూటీలో వున్న ఫారెస్ట్ అధికారులపై దాడి చేసిన వీడియోల ఆధారంగా కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.మొత్తానికి నల్లమలలో చోటు చేసుకున్న ఈ వివాదం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిజనులను ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పరామర్శించారు. గిరిజనులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నల్లమల అటవీ ప్రాంతంలో గిరిజనులపై దాడి చేసిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించే వరకు పోరాడతామన్నారు. దాడి ఘటనపై సీఎం, డీజీపికి పూర్తి వివరాలు అందజేస్తామన్నారు. గిరిజనుల హక్కులు అడ్డుకునే అధికారం ఎవరికీ లేదన్నారు. గాయపడిన గిరిజనులకు పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తామన్నారు.

## మహేష్ కు సీతగా ఈ బాలీవుడ్ స్టార్ హీరోయిన్?



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు బాలీవుడ్ మార్కెట్ లోకి ఎప్పుడెప్పుడు వెళ్తారా అని అంతా ఆసక్తిగా చూస్తున్నారు కానీ మహేష్ మాత్రం ఎప్పుడో తనకి ఆ ఆలోచనలు లేవని చెప్పేసారు. మరి ఇదిలా ఉండగా ఇప్పుడు మాత్రం పరిస్థితులు మారుతుండడంతో తన లేటెస్ట్ చిత్రం "సర్కారు వారి పాట" కూడా పాన్ ఇండియన్ లెవెల్లో విడుదల అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తుంది. ఇక ఇదిలా ఉండగా దర్శక ధీరుడు రాజమౌళితో ప్లాన్ చేసిన భారీ పాన్ ఇండియన్ సినిమా కాకుండా మహేష్ తో బాలీవుడ్ ప్రముఖ నిర్మాత మధు మంటేనా రామాయణం 3డి లో ప్లాన్ చెయ్యాలని చూసిన సంగతి తెలిసిందే. ఎప్పటి నుంచో టాక్ లో ఉన్న ఈ చిత్రంలో మహేష్ రాముని పాత్రలో నటించనున్నాడు. మరి ఇప్పుడు సీతగా అక్కడి స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనె పేరు రేస్ లోకి వచ్చిందని బాలీవుడ్ వర్గాల్లో గాసిప్స్ బయటకొచ్చాయి. అయితే మహేష్ కు ఆల్రెడీ స్క్రిప్ట్ ఓకే అయినా తాను ఇంకా ఎలాంటి అంగీకారం చెప్పలేదని తెలుస్తుంది. ఒకవేళ మహేష్ కనుక ఓకే చెప్తే ఈ చిత్రం సెట్స్ లోకి వెళ్లడం ఖాయం అని తెలుస్తుంది. మరి ఈ చిత్రం ఎప్పుడు స్టార్ట్ అవుతుందో చూడాలి.

# రేసులో గెలిచిన రెజినా..!



ఇష్టాలు అభిరుచుల వైపు కూడా ఓ లుక్కేస్తుంటారు. అంటే ప్రత్యేకంగా ఇంటరెస్ట్ ఉన్నవాటికోసం టైం కేటాయించలేరు. కానీ సమయం సందర్భం కుదిరితే మాత్రం ఖచ్చితంగా తమ ఇతర టాలెంట్స్ ప్రూవ్ చేసుకుంటారు. తాజాగా అదేకోవలో చేరింది హీరోయిన్ రెజినా. ఈ అమ్మడు ఇటు తెలుగు అటు తమిళ ప్రేక్షకులకు బాగా సుపరిచితం. ఎల్లప్పుడూ సినిమాలతో బిజీగా ఉండే రెజినా తాజాగా ఓ వాటర్ స్పోర్ట్స్ గేమ్ లో పాల్గొని ఫస్ట్ ప్రైజ్ గెలుచుకుందట. ఏంటి రెజినా స్పోర్ట్స్ లో ప్రైజ్ గెలిచిందా..! అని ఆశ్చర్యంగా అనిపించినా నమ్మకతప్పదు. ఎందుకంటే రెజినా ఫస్ట్ టైం అలాంటి స్పోర్ట్స్ లో పాల్గొని ఫస్ట్ ప్లేస్ లో నిలిచిందంటే మాములు విషయం కాదు. ఆమె ఫ్యాన్స్ ఎవరైనా సెలెబ్రేట్ చేసుకోవాల్సిందే. మొన్నటి ఆదివారం రోజున చెన్నైలో రెజినా.. స్టాండప్ పడిల్ రేసులో పాల్గొందట. ఇక్కడ చెప్పుకోదగ్గ విషయం ఏంటంటే.. మొదటిసారి పాల్గొన్నప్పుడే ఫస్ట్ స్థానంలో నిలవడం. తాజాగా అమ్మడు ఆ రేసు గురించి మాట్లాడుతూ.. నిజానికి ఆరోజు నేను చెన్నైలో ఉండాల్సింది కాదు. ఓ సినిమా షూటింగ్ వాయిదా పడటం వలన ఇంటికి వచ్చాను. అయితే ఏదో సరదాగా నా ఫ్రెండ్స్ గ్యాంగ్ తో కలిసి ఈ కాంపిటీషన్ లో పాల్గొన్నాను. నిజానికి రిలే రేసులో పాల్గొనాలని అనుకున్నాను. కానీ నా ఫ్రెండ్స్ సోలో రేసులో పాల్గొనాలని సూచిస్తే అందులోనే పోటీచేసాను. మొత్తానికి రేసులో విన్ అయ్యాను. చాలా హ్యాపీ అని చెప్పుకొచ్చింది. ఇటీవలే రెజినా సైబర్ థ్రిల్లర్ చక్ర సినిమాలో కనిపించింది. త్వరలోనే ఆచార్య సినిమాలో కనిపించనుంది. అలాగే పలు తమిళ ప్రాజెక్ట్ లతో రెజినా బిజీగా ఉంది.

# లూసీఫర్ రీమేక్ టైటిల్ ఇదేనటగా..?



సినిమాకు కథ ఎంత ముఖ్యమో.. టైటిల్ కూడా అంతే ప్రధానం. కేవలం టైటిల్ సరిగా లేని కారణంగా దెబ్బ తిన్న సినిమాలు కూడా ఉన్నాయి. అందుకే.. మేకర్స్ ఆచితూచి అన్ని అంశాలనూ కాచి వడబోసి ఓ టైటిల్ సిద్ధం చేస్తారు. అయితే.. ఆ పేరు కథను ప్రతిబింబించడంతోపాటు హీరో స్టార్ డమ్ ను కూడా చాటి చెప్పాల్సి ఉంటుంది. అందుకే.. టైటిల్ అత్యంత ముఖ్యం. రీ-ఎంట్రీ తర్వాత జోరు కొనసాగిస్తున్న చిరు.. ఈ మధ్యనే ఆచార్యకు గుమ్మడి కాయ కొట్టేశారు. ఆ తర్వాత లూసీఫర్ ను సెట్స్ మీదకు తీసుకెళ్లడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. స్క్రిప్టు కూడా పూర్తిగా చదివేసిన మెగాస్టార్.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. దీంతో.. ఉగాది తర్వాత ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలు కానుందని సమాచారం. కాగా.. దర్శకుడు బాబితో చిరు ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. మైత్రి మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రం స్క్రిప్టు పక్కాగా ప్లాన్ చేస్తున్నాడు దర్శకుడు. అయితే.. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ ఇదేనంటూ ఈ మధ్య ఓ పేరు చర్చల్లోకి వచ్చింది. 'వీరయ్య' అనే టైటిల్ పెడుతున్నారంటూ ప్రచారం సాగింది. ఇది విన్నవారంతా.. మెగాస్టార్ కు ఇలాంటి టైటిలా? అనుకున్నారు. అయితే.. అందంతా ఫేక్ అని యూనిట్ కొట్టిపారేసింది. తాజాగా.. ఇప్పుడు లూసీఫర్ టైటిల్ ఇదేనంటూ మరో న్యూస్ వైరల్ అవుతోంది. మోహన్ రాజా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'రారాజు' అనే టైటిల్ ను ఫిక్స్ చేశారంటూ వార్తలు వస్తున్నాయి. దీనిపై యూనిట్ ఇంకా స్పందించలేదు. మరి నిజంగానే ఈ పేరు పరిశీలనలో ఉందా? అనేది కొన్ని రోజులు గడిస్తేగానీ తెలియదు.

## 'రామ్ సేతు'లో పురావస్తు శాస్త్రవేత్తగా అక్షయ్..!

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తున్న తాజా చిత్రం "రామ్ సేతు". 'పరమాణు' ఫేమ్ అభిషేక్ శర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. చంద్ర ప్రకాష్ ద్వివేది సమర్పణలో కేప్ ఆఫ్ గుడ్ ఫిల్మ్స్ - అబండంటియా ఎంటర్టైన్మెంట్ - లైకా ప్రొడక్షన్స్ సంస్థలు కలిసి భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ డిజిటల్ ఫ్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియో కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామిగా చేరుతున్నట్లు ఇటీవలే ప్రకటించింది. మార్చి 18న అయోధ్య రామ జన్మభూమిలో ఈ సినిమా షూటింగ్ పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో తాజాగా 'రామ్ సేతు' నుంచి అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్ ను మేకర్స్ విడుదల చేశారు. 'రామ్ సేతు' సినిమాలో అక్షయ్ కుమార్ పురావస్తు శాస్త్రవేత్తగా కనిపించనున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో అక్షయ్ కూల్ గ్లాసెస్ ధరించి మెడలో స్కార్ఫ్ కట్టుకొని లాంగ్ ఫ్రీ హెయిర్ తో స్టైలిష్ గా కనిపిస్తున్నాడు. కాగా భారతదేశం - శ్రీలంకలను కలిపే రామ సేతు వంతెన నేపథ్యంలో భారతీయ సంస్కృతి మరియు చారిత్రిక వారసత్వ మూలాల ఆధారంగా యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా 'రామ్ సేతు' సినిమా తెరకెక్కనుంది. ఇందులో జాక్వలైన్ ఫెర్నాండెజ్ - నుస్రాత్ భరుచ్చా హీరోయిన్లుగా నటిస్తున్నారు.



ఇటీవలే 'అతరంగీరే' సినిమా షూటింగ్ కంప్లీట్ చేసిన అక్షయ్.. ఈ రోజు 'రామ్ సేతు' సినిమా షూటింగ్ లో పాల్గొన్నట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడించాడు.

## ఊహించని లైన్ తో చరణ్, శంకర్ ల భారీ ప్రాజెక్ట్.?

పాన్ ఇండియన్ లెవెల్లో ఇటీవలే సెన్సేషన్ ను రేపిన భారీ ప్రాజెక్ట్స్ లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మరియు ఇండియన్ జేమ్స్ కేమరూన్ శంకర్ ల కాంబోలో ప్రాజెక్ట్ కూడా ఒకటి. మరి ఈ ఊహించని కాంబో అనౌన్స్ అయ్యిన దగ్గర నుంచి ఆసక్తికర గాసిప్స్ ఈ చిత్రంపై మొదలయ్యాయి. ఈ చిత్రంలో హీరోయిన్ దగ్గర నుంచి ఈ సినిమా కాన్సెప్ట్ వరకు అనేక రకాల ఆసక్తికర విషయాలే వినిపించాయి. మరి అలా ఇప్పుడు ఈ చిత్రం తాలూకా లైన్ పై మరో ఇంట్రెస్టింగ్ టాక్ బయటకొచ్చింది. మొదట్లో ఈ కాంబోలో స్కై ఫై థ్రిల్లర్ వస్తుంది అని తెలిసింది. కానీ నయా టాక్ ప్రకారం శంకర్ ఒక పవర్ ఫుల్ పొలిటికల్ స్క్రిప్ట్ తో కొట్టనున్నారట. ఓ నిజాయితీ గల ఐ ఏ ఎస్ ఆఫీసర్ చుట్టూతా తిరిగే పొలిటికల్ డ్రామాగా అన్నట్టు తెలుస్తుంది. శంకర్ సినిమాలు అంటే కంటెంట్ ఎంత స్ట్రాంగ్ గా అదే సమయంలో హీరోను ఓ రేంజ్ లో ఎలివేట్ చేస్తూ ఉంటాయి. మరి ఈ చిత్రానికి శంకర్ ఇదే లైన్ ను తీసుకుంటారా లేదా అన్నది తెలియాలి అంటే ఇంకొన్నాళ్ళు ఆగక తప్పదు.




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


## 'వీరమల్లు' లోని సూపర్ స్టంట్ పై డైరెక్టర్ - బాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్..!



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ - క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్ లో రూపొందుతున్న పీరియాడికల్ మూవీ "హరి హర వీరమల్లు". ఏఎమ్ రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. 17వ శతాబ్దం కథతో వస్తున్న ఈ చిత్రంలో పవన్ ఓ దొంగగా కనిపించనున్నాడు. ఇందులో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవల విడుదల అయిన ఫస్ట్ లుక్ మరియు గ్లిమ్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో అదిరే యాక్షన్ సీక్వెన్స్ లు ఉన్నాయని శాంపిల్ గా చూపించారు. అయితే ఇప్పుడు ప్రముఖ బాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ శ్యామ్ కౌశల్ 'వీరమల్లు' కోసం ఒక హై అండ్ సూపర్ స్టంట్ చేసినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ తండ్రి అయిన శ్యామ్ కౌషల్ 'క్రిష్' 'ధూమ్ 3' 'క్రిష్ 3' 'దంగల్' 'బాజీరావ్ మస్తానీ' 'పద్మావత్' వంటి భారీ చిత్రాలకు యాక్షన్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. తెలుగులో తాజాగా కింగ్ నాగార్జున 'వైల్డ్ డాగ్' చిత్రానికి సంబంధించిన యాక్షన్ సన్నివేశాలను కూడా శామ్ కౌశల్ డిజైన్ చేశారు. ఈ క్రమంలో పవన్ 'హరి హర వీరమల్లు' చిత్రానికి వర్క్ చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని యాక్షన్ సీక్వెన్సులపై డైరెక్టర్ క్రిష్ తో తన అనుభవాలను శ్యామ్ కౌషల్ సోషల్ మీడియాలో షేర్ చేసాడు. దీనిపై స్పందించిన క్రిష్.. ఇందులో హై అండ్ సూపర్ స్టంట్ కోసం పని చేస్తున్నట్లు తెలిపాడు. ఈ యాక్షన్ ఏ స్థాయిలో ఉంటుందో చూడాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. కాగా పవన్ కెరీర్ లో ఫస్ట్ పీరియాడికల్ మూవీ మరియ ఆయన కెరీర్ లో అత్యధిక బడ్జెట్ తో రూపొందుతున్న ఈ సినిమాకి కీరవాణి సంగీతం సమకూరుస్తున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేకంగా వేయబడిన సెట్స్ లో ఇప్పటికే 40 శాతం షూటింగ్ పూర్తి చేశారు. "హరి హర వీరమల్లు" చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో 2022 సంక్రాంతికి విడుదల చేయనున్నారు.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989